RNI No: APTEL/2021/80174

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం 22
డిసెంబర్ 2022

ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# తమ్ముళ్లూ.. తిరిగొచ్చేయండి!

తెలుగుదేశం పార్టీ పుట్టింది తెలంగాణ గడ్డమీదనే
టీడీపీ హయాంలోనే హైదరాబాద్ అభివృద్ధి
ఎన్నో సాగునీటి ప్రాజెక్టులకు రూపకల్పన చేశాం
కొందరు సిగ్గులేకుండా 2 రాష్ట్రాలు కలవాలంటున్నారు
రెండు రాష్ట్రాలూ అభివృద్ధి చెందాలన్నదే మా విధానం
టీడీపీ ఎక్కడుందన్నవారికి ఖమ్మం సభే జవాబు: బాబు
ఖమ్మంలో శంఖారావం సభ..
భారీగా హాజరైన జనం
యువతరం కదలాలి..
అన్ని జిల్లాల్లో సభలు: కాసాని
టీడీపీ హయాంలోనే అభివృద్ధి
టీడీపీ అధినేత చంద్రబాబు



టీడీపీ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి జరిగింది. సాగర్ ఎడమకాలువ అభివృద్ధితోపాటు ఎస్ఆర్ఎస్పీ, దేవాదుల, ఎస్ఎల్బీసీ, భీమా, నెట్టెంపాడు లాంటి ప్రాజెక్టులు నిర్మించాం. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ నివారణకు తాగునీటి పథకాలు కల్పించాం. ఖమ్మం జిల్లాలో దుమ్ముగూడెం లాంటి ప్రాజెక్టులకు రూపకల్పన చేశాం. మా హయాంలో భద్రాచలంలో నిర్మించిన కరకట్ట వల్లే వరదల నుంచి పట్టణం క్షేమంగా బయటపడింది.

- టీడీపీ అధినేత చంద్రబాబు

వివరాలు 2 లో..

## తప్పులు జరిగేది మతోన్మాదంతోనే



- ఏ మతం కూడా తప్పు చేయాలని చెప్పదు..
- పరస్పర దాడులతో మేలు జరగదు
- సాటి మనిషిని ప్రేమించడమే గొప్ప మతం..
- క్రీస్తు బోధనలు అనుసరణీయం
- జై భారత్ నినాదంతో ముందుకెళ్దాం..
- క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి కేసీఆర్

**హైదరాబాద్** ఏ మతం కూడా తప్పు చేయమని చెప్పదని, అది ఉన్మాద స్థితికి చేరినప్పుడు, ఆ పిచ్చి నెత్తికెక్కినప్పుడే తప్పు జరుగుతుందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. "కొంత మంది పిచ్చి ముస్లిం రాజులు అప్పట్లో గుళ్లపై దాడులు చేశారు. దాంతో హిందూ సోదరులకు బాధ కలిగింది. కొంత మంది వేరే రాజులు.. వేరే మతం వాళ్లవి కూలగొట్టారు. దాని వల్ల సాధించేముంది? పరస్పర దాడులతో మానవ జాతికి జరిగిన మేలేమీ లేదు" అని అన్నారు. ఎదుటి మనిషిని ప్రేమించడం కన్నా గొప్ప మతం ఇంకేదీ లేదని అన్నారు. క్రీస్తు బోధనలు ఆచరించిన పక్షంలో ఈర్ష్య, ద్వేషం, స్వార్థం, ఇతరుల పట్ల అసహనం ఉండదన్నారు. ప్రపంచంలో యుద్ధాలే ఉండవని పేర్కొన్నారు. నేరస్థుల కోసం జైళ్ల అవసరం ఉండదన్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. అనాథ పిల్లలకు

వివరాలు 2 లో..





## న్యాయవ్యవస్థ ప్రతిష్ఠ దిగజారుస్తున్నారు

కేంద్ర ప్రభుత్వంపై సోనియాగాంధీ ఫైర్

వివరాలు 2 లో..

# కాపులకు మోసం

జగన్ దెబ్బకు అగ్రవర్ణ పేదలు కోల్పోయిన ఉద్యోగాలు 56,100
కోటా కుదరదన్న జగన్..
అది రాష్ట్రాల ఇష్టమని తేల్చేసిన కేంద్రం
ఈడబ్ల్యూఎస్ 10%లో ఇచ్చుకోవచ్చునన్న కేంద్రం
నాటి బాబు నిర్ణయాన్ని సమర్థించేలా స్పష్టీకరణ
కాపులకు 5% కేటాయించిన టీడీపీ ప్రభుత్వం
విద్యా, ఉద్యోగాల్లో ఆ సామాజికవర్గానికి ఊతం
గద్దెనెక్కగానే కాపు కోటా రద్దు చేసిన జగన్
ప్రత్యేకంగా ఎలా ఇస్తారంటూ వితండ వాదన
ఆ వాదన తప్పని రాజ్యసభలో తేల్చేసిన కేంద్రం
ఓ ప్రశ్నకు జవాబులో ఈడబ్ల్యూఎస్‌పై స్పష్టత
దీనికి జగన్ ఏం సమాధానం చెబుతారో?
మొదట్నించీ కాపులపై గుర్రుగా ఉన్న జగన్



**అమరావతి, న్యూఢిల్లీ,** డిసెంబరు 21 రాష్ట్రంలో కాపులకు జగన్ చేసిన మోసం మరోసారి బట్టబయలైంది. కాపులకు అన్నివిధాల ఊతమిచ్చే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు మోకాలడ్డుతూ.. అసెంబ్లీ సాక్షిగా ఒకనాడు జగన్ వితండవాదం చేశారు. చంద్రబాబు ప్రభుత్వం కాపులకు ప్రత్యేకంగా 5 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేయడం తప్పంటూ... వాటిని రద్దు చేశారు. అయితే, ఈడబ్ల్యూఎసపై ఆయన వాదన తప్పని రాజ్యసభ వేదికగా కేంద్రమే తేల్చేసింది. 'కాపులకు రిజర్వేషన్లు రాష్ట్రం ఇష్టం' అని స్పష్టం చేసింది. కాపులకు ఆర్థికంగా బలహీన వర్గాల కోటా కింద రిజర్వేషన్ కల్పించవచ్చునా అని రాజ్యసభలో బుధవారం ఓ సభ్యుడు ప్రశ్నించారు. కాపులకు సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించాలనుకుంటే అందుకు పద్ధతి ఏమిటని అడిగారు. దీనిపై కేంద్ర సామాజిక న్యాయ సాధికారత శాఖ మంత్రి ప్రతిమా భౌమిక్ సమాధానమిచ్చారు. "రాష్ట్ర ప్రభుత్వోద్యోగాల్లో, విద్యాసంస్థల్లో ఓబీసీలకు రిజర్వేషన్ కల్పించేందుకు ఎలాంటి అనుమతి అవసరం లేదు. అగ్రవర్ణ పేదలకు (ఈడబ్ల్యూఎస్) 10 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చట్టం చేశాం. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు కల్పించే అధికారం రాష్ట్రానికి

వివరాలు 2 లో..


## ఇజ్రాయెల్‌లో బెంజమిన్ నెతన్యాహు కొత్త ప్రభుత్వం



వివరాలు 2 లో..

## భవిష్యత్ ఆర్థిక సంక్షోభం 'క్రిప్టో'ల వల్లే!

హెచ్చరించిన ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్



వివరాలు 3లో..

## భారత్‌లో కరోనా బీఎఫ్.7

వివరాలు 3 లో..




# తమ్ముళ్లూ.. తిరిగొచ్చేయండి!

**ఖమ్మం, :** తెలంగాణలో టీడీపీని వీడి వెళ్లిన నాయకులంతా తిరిగి పార్టీలోకి రావాలని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. అందరం కలిసి తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పునర్వైభవం తీసుకొద్దామని, అభివృద్ధిలో, సంక్షేమంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోదామని అన్నారు. బుధవారం ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో టీడీపీ విజయ శంఖారావం బహిరంగ సభను నిర్వహించారు. కార్యకర్తలు, జనం పెద్దసంఖ్యలో తరలివచ్చిన ఈ సభలో చంద్రబాబు మాట్లాడుతూ, "తెలుగుదేశం పార్టీ పుట్టింది తెలంగాణ గడ్డమీదనే.. హైదరాబాద్‌లోనే. ఇక్కడ అభివృద్ధి, సంక్షేమానికి పునాదులు వేసింది తెలుగుదేశమే. తెలంగాణలో టీడీపీ ఎక్కడుంది.. అనే వారికి ఖమ్మం సభే సమాధానం. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల్లాంటి ముఖ్యనాయకులు ఎవరూ లేకపోయినా ఖమ్మం సభకు ఇంత భారీ ఎత్తున కార్యకర్తలు, ప్రజలు తరలిరావడం నాకెంతో ఆనందంగా ఉంది. తెలంగాణలో పార్టీ మళ్లీ బలోపేతం అవుతుందన్న నమ్మకం, విశ్వాసం అందరిలోనూ కలుగుతోంది" అని అన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ పార్టీని స్థాపించారని, అందరికంటే ముందుగా పేదవారికి పక్కా ఇల్లు, తినడానికి తిండి కట్టుకోవడానికి దుస్తులు, రెండు రూపాయలకు కిలో బియ్యం, జనతా వస్త్రాలు, రైతులకు 50శాతం రాయితీతో విద్యుత్తు పథకానికి శ్రీకారం చుట్టారని, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని కీర్తించారు. తెలుగుదేశం ఆవిర్భావంతోనే ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి పునాదులు పడ్డాయని తెలిపారు. రైతులను, ప్రజలను పట్టి పీడిస్తున్న పటేల్ పట్వారీ వ్యవస్థను ఎన్టీఆర్ ఒక్క కలం పోటుతో రద్దుచేసి, దొరస్వామ్యాన్ని రూపుమాపి ప్రజాస్వామ్యానికి ప్రాణం పోశారని అన్నారు. బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్ని కల్పించిన ఘనత టీడీపీదని పేర్కొన్నారు.

**ఏ సీఎంకూ దక్కని రికార్డు నాది..**

ఉమ్మడి రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రికీ లభించని అవకాశం తనకు దక్కిందని, తొమ్మిదేళ్లు ముఖ్యమంత్రిగా, పదేళ్లపాటు ప్రతిపక్షనేతగా ఉన్న రికార్డు తనదని చంద్రబాబు తెలిపారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి పునాదులు వేశానని, ముందుచూపుతో విజన్ 2020 పేరుతో ఉమ్మడి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు బిల్‌గేట్స్‌ను ఎంతో కష్టపడి కలిసి, మెప్పించి 14 నెలల్లో హైటెక్‌సిటీని నిర్మించానని, ఐటీ రంగంలో ఉద్యోగాలు కల్పించానని అన్నారు. 50 ఇంజనీరింగ్ కళాశాలల సంఖ్యను 250కి పెంచి తెలుగువారిని దేశ విదేశాలకు వెళ్లి ఐటీ ఉద్యోగాల్లో స్థిరపడేలా ఉద్యోగ అవకాశాలు కల్పింమన్నారు. ముందుచూపుతో హైదరాబాద్‌లో బయోటెక్నాలజీతో జీనోమ్ వ్యాలీని ఏర్పాటు చేయించడం ద్వారానే ప్రమాదకరమైన కరోనాకు మందులు కనుగొని ప్రజల ప్రాణాలు కాపాడిన ఘనత హైదరాబాద్‌కు దక్కిందన్నారు. క్రీడల అభివృద్ధికోసం గచ్చిబౌలి స్టేడియం నిర్మించానని, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు,



బిజినెస్ స్కూల్ స్థాపించామని, జాతీయ రహదారులు నిర్మించామని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇప్పుడున్న ఏపీ, తెలంగాణ అభివృద్ధి, సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వ పాలనలోనే అభివృద్ధి వేగంగా జరిగిందని తెలిపారు. రెండుగా విడిపోయిన రాష్ట్రాలను కొందరు మళ్లీ కలవాలంటూ సిగ్గు, శరం లేకుండా చెబుతున్నారని చంద్రబాబు మండిపడ్డారు.

అటు ఏపీ, ఇటు తెలంగాణ రెండు రాష్ట్రాటూ అభివృద్ధి చెందాలని, దేశంలోనే మొదటి రెండు స్థానాల్లో ఉండాలన్నదే తమ విధానమని స్పష్టం చేశారు. గతంలో సైబరాబాద్ నిర్మించి ఐటీ రంగంలో సృష్టించిన సంపదతో హైదరాబాద్ ముందుకు పోతోందని అన్నారు. ఏపీని కూడా ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లేందుకు ఒక విజన్‌తో వెళ్లానని, ప్రణాళిక రూపొదించానని, కానీ.. అక్కడ చేతకాని ముఖ్యమంత్రి విధ్వంస పాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ఏపీలో అభివృద్ధి పాతాళంలోకి పోయిందని, మళ్లీ టీడీపీ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఇటీవల ఏపీలో తన పర్యటనలకు జనం స్పందన బాగా ఉందని, ఇప్పుడు తెలంగాణలోనూ బాగా కనిపిస్తోందని చంద్రబాబు తెలిపారు.

**టీడీపీ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి..**

టీడీపీ పాలనలోనే తెలంగాణ అభివృద్ధి జరిగిందని చంద్రబాబు అన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, తాగునీరు, విద్యా, వైద్య, మౌలిక సదుపాయాలు కల్పించింది కూడా టీడీపీ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. సాగర్ ఎడమకాలువ అభివృద్ధితోపాటు ఎస్ఆర్ఎస్పీ దేవాదుల, ఎస్ఎల్‌బీసీ, భీమా, నెట్టెంపాడు లాంటి సాగునీటి ప్రాజెక్టులు నిర్మించామన్నారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ నివారణకు తాగునీటి పనథకాలు కల్పించామని, ఖమ్మం జిల్లాలో దుమ్ముగూడెం లాంటి ప్రాజెక్టులకు రూపకల్పన చేశామని తెలిపారు. తన హయాంలో భద్రాచలంలో నిర్మించిన కరకట్ట వల్లే ఇటీవల వచ్చిన వరదల నుంచి పట్టణం క్షేమంగా బయటపడిందన్నారు. ఇక తెలంగాణ రాష్ట్రానికి విభజన చట్టం ప్రకారం రావాల్సిన వాటిని టీడీపీ ఆధ్వర్యంలో సాధిద్దామని చంద్రబాబు అన్నారు. ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ, గిరిజన యూనివర్సిటీ, స్పాంజ్ ఐరన్ అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. ఇక్కడ సింగరేణి బొగ్గు దొరుకుతుందని, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ పెడితే ఎంతోమందికి ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. బయ్యారం ఉక్కు అక్రమ రవాణాను అడ్డుకున్నది తానేనని గుర్తుచేశారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించినప్పుడే రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. ఖమ్మం జిల్లా అభివృద్ధి కూడా టీడీపీ హయాంలోనే జరిగిందని, మెడికల్, డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజీలు, రహదారుల అభివృద్ధి కూడా తమ హయాంలోనే జరిగాయని పేర్కొన్నారు.

**యువతరం ముందుకురావాలి..**

టీడీపీకి పూర్వవైభవం రావాలంటే యువతరం ముందుకు రావాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో అన్ని జిల్లాల్లోనూ బహిరంగ సభలు నిర్వహిస్తామన్నారు. ప్రజలు ఎవరి హయాంలో ఎలాంటి అభివృద్ధి జరిగిందన్న విషయాలను బేరీజు వేసుకోవాలని కోరారు. తెలుగుదేశం పార్టీకి ఎన్టీఆర్ 1983లో హైదరాబాద్ నడిబొడ్డున శ్రీకారం చుట్టారని, బీద, బడుగు వర్గాలకు రిజర్వేషన్లు పెట్టి తన లాంటి ఎంతోమందికి రాజకీయ జీవితం ఇచ్చారని తెలిపారు. చంద్రబాబు విజన్ 2020 పెట్టి పెద్ద ఎత్తున అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. ఇటీవల ఏషియన్ కబడ్డీ చాంపియన్‌షిప కోసం దుబాయ్ వెళ్లినప్పుడు అక్కడ అందరూ చంద్రబాబు ఎలా ఉన్నారని అడిగారని, ఆయన చేసిన పనులు దేశ, విదేశాల్లో సైతం మారుమోగుతున్నాయని అన్నారు. ప్రతి ఇంట్లో ఐటీ చదువుకున్న పిల్లలు ఉండాలన్న ఉద్దేశంతో పెద్ద ఎత్తున ఐటీ పార్కులు పెట్టారన్నారు. కాగా, రైతు సమస్యలపై జాతీయ స్థాయిలో చర్చకు చంద్రబాబు చొరవచూపాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి కోరారు. ఈ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నందమూరి సుహాసిని, అరవింద్‌కుమార్‌గౌడ్, కంభంపాటి రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**ప్రధానికి కూడా చెప్పాను..**

వందేళ్ల స్వాతంత్ర్య దినోత్సవం నాటికి భారతదేశం ప్రపంచంలో అగ్రగామిగా నిలవాలంటే డిజిటల్ టెక్నాలజీకి ప్రాధాన్యమిచ్చి యువతకు ఉద్యోగవకాశాలు కల్పించాల్సిందిగా ప్రధాని మోదీకి ఇటీవల ఓ సమావేశంలో సూచించానని చంద్రబాబు అన్నారు. గతంలో ఐటీ రంగం ద్వారానే హైదరాబాద్ ఆర్థికంగా అభివృద్ధి సాధించిన విషయాన్ని తెలిపానని పేర్కొన్నారు. భారతీయులు ఐటీ ఉద్యోగాల్లో రాణించారని, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి కంపెనీలకు ప్రాతినిధ్యం వహిస్తున్నది భారతీయులేనని గుర్తుచేశారు.

**జన నీరాజనం..**


శంఖారావం సభకు హాజరైన చంద్రబాబుకు అడుగడుగునా జనం నీరాజనం పలికారు. నాయకన్‌గూడెం, కూసుమంచి, కేశ్వాపురం, కోదాడ క్రాస్‌రోడ్డు, వరంగల్‌క్రాసరోడ్డు మీదుగా వచ్చిన చంద్రబాబుకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నందమూరి సుహాసిని, మహిళానేతలు ఎదురేగి కుంకుమతిలకం దిద్దారు. కాగా, చింతకాని మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు చంద్రబాబుకు స్వాగతం పలుకుతూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఏపీకి మళ్లీ చంద్రబాబు సీఎం కావాలంటూ తమ అభిమానం చాటుకున్నారు. తొలుత బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి బయల్దేరిన చంద్రబాబు బేగంపేటలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించారు. వనస్థలిపురంలో స్థానిక నాయకులు అధినేతను గజమాలతో సత్కరించారు. చౌటుప్పల్, చిట్యాల, సూర్యాపేటలో టీడీపీ కార్యకర్తలు, ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వాగతం పలికారు. చౌటుప్పల్‌లో ఎలిమినేటి మాధవరెడ్డి విగ్రహానికి చంద్రబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**తెలుగు తమ్ముళ్లలో ఫుల్ జోష్!**

పసుపు రంగు జెండాలతో ఖమ్మం కళకళలాడింది. ఎటు చూసినా తెలుగుదేశం జెండాల రెపరెపలే కనిపించాయి. 'తెలుగుదేశం పిలుస్తోంది రా.. కదలిరా' అంటూ విజయశంఖారావం పేరుతో తెలుగుదేశం పార్టీ బుధవారం ఖమ్మంలో నిర్వహించిన బహిరంగ సభతో తెలుగు తమ్ముళ్లలో ఉత్సాహం ఉప్పొంగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లానుంచే కాకుండా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, ప్రజలు తరలొచ్చారు. రాష్ట్రంలో రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ అధినేత చంద్రబాబు నిర్వహించిన తొలిసభ విజయవంతం కావడంతో తెలంగాణ తెలుగుదేశం నాయకులు, కార్యరక్తల్లో కొత్త ఉత్సాహం కనిపించింది. టీడీపీ తరపున చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకపోయినా.. పెద్దనాయకులంటూ ఎవరూ లేకపోయినా స్థానిక నాయకులు, కార్యకర్తల బలంతోనే 'జనం వస్తారా రారా' అన్న సందేహాల మధ్య తెలుగుదేశం చేసిన తొలి ప్రయత్నం విజయవంతమైంది. ముఖ్యంగా సభకు యువత పెద్ద సంఖ్యలో హాజరుకావడం తెలుగుదేశం నాయకులతో పాటు ఇతర పార్టీల వారిని సైతం ఆశ్చర్యానికి గురిచేసింది. చంద్రబాబు రాకకోసం మధ్యాహ్నం నుంచే గ్రామాల్లో ప్రజలు ఎదురుచూశారు. నాయకన్‌గూడెం వద్ద పార్టీ అధినేతకు ఘనస్వాగతం పలికిన పార్టీ శ్రేణులు ఖమ్మంలో భారీ బైక్‌ర్యాలీ నిర్వహించాయి. తెలంగాణ సంప్రదాయ నృత్యాలు, బాణసంచాతో సందడి నెలకొంది. మొత్తమ్మీద ఖమ్మం టీడీపీ సభ విజయవంతం కావడంతో ఆ పార్టీ కార్యకర్తలు, నాయకుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ సభ ద్వారా తెలంగాణలోని ఇతర జిల్లాల్లోనూ కేడర్ బలోపేతమవుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

## న్యాయవ్యవస్థ ప్రతిష్ఠ దిగజారుస్తున్నారు

### కేంద్ర ప్రభుత్వంపై సోనియాగాంధీ ఫైర్



**న్యూఢిల్లీ, డిసెంబరు 21**: సరిహద్దు సమస్యలు వంటి తీవ్ర అంశాలపై మౌనం ప్రజాస్వామ్యానికి మంచిది కాదంటూ కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) చైర్‌పర్సన్ సోనియాగాంధీ విమర్శించారు. న్యాయవ్యవస్థ ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం ఒక పథకం ప్రకారం చేస్తున్నదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధ్యక్షునిగా ఖర్గే నియామకం తర్వాత తొలిసారి బుధవారం సీపీపీ సమావేశం ఢిల్లీలోని పార్లమెంటు సెంట్రల్ హాలులో జరిగింది. ఈ సమావేశంలో ఎంపీలను ఉద్దేశించి సోనియా ప్రసంగించారు. "మన భూభాగంలోకి చైనా చొచ్చుకురావడంపై పార్లమెంటులో చర్చను నిరాకరించడం సరికాదు. కేంద్రం చర్య ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరుస్తోంది. ప్రభుత్వ దురుద్దేశ్యాలను ఇది బయటపెడుతోంది" అని సోనియా విమర్శించారు.

## ఇజ్రాయెల్‌లో బెంజమిన్ నెతన్యాహు కొత్త ప్రభుత్వం



జెరూసలేం: ఇజ్రాయెల్ దేశంలో వెటరన్ నాయకుడు బెంజమిన్ నెతన్యాహు రైట్ వింగ్ మిత్రపక్షాలతో కలిసి కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేశారు.(%దీవఅయిఖఎఅఅ చీమ్ఖఅఖప్త్రబ%)ప్రధాన అల్ట్రా-ఆర్థోడాక్స్ పార్టీలు, మతపరమైన జియోనిజం కూటమి సభ్యుల భాగస్వామ్యంతో నెతన్యాహు ప్రభుత్వం ఉంటుందని (%చీవష +శీజవతీఅఎవత్%)తాజాగా నెతన్యాహు ప్రకటన చేశారు.(%×ంత్ఖవశ్రీ%)నవంబర్ 1వతేదీన జరిగిన ఎన్నికల్లో విజయం తర్వాత నెతన్యాహు సర్కారు ఏర్పాటు చేశారు.గడువుకు కొన్ని నిమిషాల ముందు నెతన్యాహు "ప్రభుత్వాన్ని స్థాపించ గలిగాను" అని ప్రెసిడెంట్ ఐజాక్ హెర్జోగ్‌కు ఫోన్ ద్వారా తెలిపారు. అరబ్బులకు వ్యతిరేకంగా మాట్లాడే యూదు పవర్ పార్టీ అధినేత ఇటమార్ బెన్ జివిర్‌కు విస్తరించిన జాతీయ భద్రతా మంత్రిత్వ శాఖను కేటాయించనుండటం విశేషం.కొత్త ప్రభుత్వం ఎప్పుడు ప్రమాణస్వీకారం చేస్తుందనేది వెంటనే తెలియలేదు.షాస్ అల్ట్రా-ఆర్థోడాక్స్ పార్టీ నాయకుడైన ఆర్యే దేరికి కొత్త అంతర్గత, ఆరోగ్య శాఖల మంత్రిగా ఇస్తామని నెతన్యాహు హామీ ఇచ్చారు.

### తప్పులు జరిగేది

# మతోన్మాదంతోనే



అనాథ పిల్లలకు క్రిస్మస్ బహుమతులు అందజేశారు. అనంతరం కేసీఆర్ మాట్లాడుతూ క్రీస్తు ఎంతో ఉదాత్తమైన ప్రపంచం కోసం కలలుగన్నారన్నారు. తనను తాను ఏ విధంగా ప్రేమించుకుంటారో అదే విధంగా పొరుగు వారిని ప్రేమించాలని ఉద్బోధించారని గుర్తు చేశారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎంత అభివృద్ధి సాధించినప్పటికీ క్రీస్తు బోధనలు అనుసరణీయమని చెప్పారు. క్రీస్తు ప్రార్థనాకేంద్రాలు కరుణ, దయ, మానవ విలువలను ప్రచారం చేయాలన్నారు. సమసమాజం కోసం క్రీస్తుతోపాటు అనేక మంది మహానుభావులు కృషి చేశారన్నారు. ఏసుక్రీస్తు దీవెనలతో రాష్ట్రం చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఆనందించగలిగితే, ఆస్వాదించగలిగితే.. భారత్ చాలా గొప్ప దేశమని, అన్ని పండుగలు గొప్పగా జరుగుతాయన్నా రు. మైనారిటీలపై దాడులను సహించబోమని, వారి భద్రతకు కట్టుబడి ఉన్నామన్నారు. తెలంగాణలో ఎవరూ అడగకున్నా.. అన్ని పండుగలకు ప్రభుత్వం తరపున ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే క్రైస్తవ మత పెద్దలతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

**అద్భుత భారతావని నిర్మాణం దిశగా..**

జైతెలంగాణ నినాదంతో ప్రత్యేకరాష్ట్రాన్ని సాధించి, అన్నిరంగాల్లో అగ్రస్థానంలో నిలబెట్టినట్టుగానే జైభారత్ నినాదంతో అద్భుత భారతావని నిర్మాణం కోసం అందరూ పునరంకితం కావాలని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. మంచి కోసం జరిగే ప్రయత్నంలో అందరూ భాగస్వాములు కావాలని, తెలంగాణ సాధించిన పురోగతి దేశంలోని అన్ని రాష్ట్రాల్లో జరగాలని ఆకాంక్షించారు. ఇందుకోసం కొత్త సమరానికి శంఖం పూరిద్దామన్నారు. తెలంగాణ మాదిరిగా భారతదేశం అన్ని రకాలుగా పురోగమించి ప్రపంచంలోనే గొప్ప దేశంగా ముందుకు సాగేలా విజయం చేకూర్చాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్టు చెప్పారు. నాడు తీవ్ర వివక్షకు గురైన తెలంగాణ సమాజానికి మేలు జరగాలనే లక్ష్యంతో యుద్ధాన్ని ఆరంభించి విజయం సాధించామన్నారు.

**దేశానికే ఆదర్శంగా తెలంగాణ**

అన్ని మతాలను ఆదరిస్తూ తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఉప్పల్ భగాయత్‌లో త్వరలో క్రిస్టియన్ భవన్‌ను నిర్మించనున్నట్టు తెలిపారు. రాజధానిలో క్రైస్తవుల శ్మశానవాటికల కోసం పది కేంద్రాల్లో 42 ఎకరాల స్థలాన్ని కేటాయించినట్టు పేర్కొన్నారు. ముందుగా ఆయా రంగాల్లో ప్రతిభావంతులైన క్రైస్తవ ప్రముఖులకు, విద్యా సంస్థలకు ప్రోత్సాహక అవార్డులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, మంత్రులు మహ్మమూద్ అలీ, తలసాని శ్రీనివాస్, వి.శ్రీనివాసగౌడ్, సీఎస్ సోమేశ్‌కుమార్ , మైనారిటీ వెల్ఫేర్ శాఖ సలహాదారు ఏకే ఖాన్ పాల్గొన్నారు.

# కాపులకు మోసం

రాష్ట్రంలో కాపులకు జగన్ చేసిన మోసం మరోసారి బట్టబయలైంది. కాపులకు అన్నివిధాల ఊతమిచ్చే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు మోకాలడ్డుతూ.. అసెంబ్లీ సాక్షిగా ఒకనాడు జగన్ వితండవాదం చేశారు. చంద్రబాబు ప్రభుత్వం కాపులకు ప్రత్యేకంగా 5 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేయడం తప్పంటూ... వాటిని రద్దు చేశారు. అయితే, ఈడబ్ల్యూఎసపై ఆయన వాదన తప్పని రాజ్యసభ వేదికగా కేంద్రమే తేల్చేసింది. 'కాపులకు రిజర్వేషన్లు రాష్ట్రం ఇష్టం' అని స్పష్టం చేసింది. కాపులకు ఆర్థికంగా బలహీన వర్గాల కోటా కింద రిజర్వేషన్ కల్పించవచ్చునా అని రాజ్యసభలో బుధవారం ఓ సభ్యుడు ప్రశ్నించారు. కాపులకు సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించాలనుకుంటే అందుకు పద్ధతి ఏమిటని అడిగారు. దీనిపై కేంద్ర సామాజిక న్యాయ సాధికారత శాఖ మంత్రి ప్రతిమా భౌమిక్ సమాధానమిచ్చారు. "రాష్ట్ర ప్రభుత్వోద్యోగాల్లో, విద్యాసంస్థల్లో ఓబీసీలకు రిజర్వేషన్ కల్పించేందుకు ఎలాంటి అనుమతి అవసరం లేదు. అగ్రవర్ణ పేదలకు (ఈడబ్ల్యూఎస్) 10 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చట్టం చేశాం. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు కల్పించే అధికారం రాష్ట్రానికి ఉంది" అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అయితే రాజ్యాంగంలోని 105వ సవరణ చట్టం ప్రకారం దీనికోసం ప్రత్యేక జాబితా రూపొందించాల్సి ఉంటుందని మరో ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. కేంద్ర మంత్రి సమాధానం పరిశీలిస్తే.. కాపులకు చంద్రబాబు ఆనాడు ప్రత్యేకంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కేటాయించడంలో తప్పు లేదని తేలిపోతోంది. అదేసమయంలో కాపులకు 5 శాతం రిజర్వేషన్లు కుదరదని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన జగన్ ఇప్పుడేమి సమాధానం చెబుతారనేది ఆసక్తికరంగా మారింది.

కాపుల రిజర్వేషన్ల పట్ల జగన్ వ్యతిరేకత..

మొదటి నుంచీ కాపులకు రిజర్వేషన్ల విషయంలో జగన్ వ్యతిరేకంగానే ఉన్నారు. ఎన్నికలకు ముందు కూడా పలు సమావేశాల్లో కాపులకు రిజర్వేషన్లు తమ పరిధిలో లేవని, దానిపై తాను హామీ ఇవ్వలేనని ఖరాకండిగా చెప్పారు. అంతేకాకుండా కాపులకు రిజర్వేషన్లు కల్పిస్తూ తన హయాంలో చంద్రబాబు తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేస్తూ... మొదటగా అసెంబ్లీలో బిల్లు ఆమోదించారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రాష్ట్రంలో విద్యాపరంగా మాత్రమే వర్తింపచేస్తూ చట్టం చేశారు. ఉద్యోగ రిజర్వేషన్లకు సంబంధించి ఈడబ్ల్యూఎసపై నిర్ణయం తీసుకోలేదు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అగ్రవర్ణ పేదలు తీవ్రంగా నష్టపోయారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన మొదట్లోనే 1.26 లక్షల గ్రామ, వార్డు సచివాలయ పోస్టులు భర్తీ చేసింది. ఆ ఉద్యోగాలకు దరఖాస్తు చేసే సమయంలో అగ్రవర్ణ పేద విద్యార్థులు ఈడబ్ల్యూఎస్ అమలు చేయాలని వేడుకున్నారు. అయినా ప్రభుత్వం పట్టించుకోలేదు. పర్యావసానంగా పలు శాఖల్లో చేపట్టిన నియామకాల్లో సుమారు 12 వేల రెగ్యులర్ పోస్టులు వారు కోల్పోయారు. ప్రభుత్వం ఉద్యోగ కేలండర్‌లో ప్రకటించిన లెక్కల ప్రకారం చూసినా 19,701 కాంట్రాక్టు పోస్టులు, 3,99,791 ఔట్‌సోర్సింగ్ పోస్టులు భర్తీ చేసింది. ఈడబ్ల్యూఎస్‌పై జగన్ వైఖరి కారణంగా సుమారు 42 వేల కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పోస్టులు ఈడబ్ల్యూఎస్ వర్గాలు కోల్పోయాయి. విద్యాలయాల్లో సీట్ల కోసం అమలు చేసిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు... ఉద్యోగాల కల్పనలో ఎందుకు చేయరని పలు దఫాలు ప్రశ్నించినా ఖాతరు చేయలేదు. ఆ తర్వాత మరో దఫా మరో 16 వేల సచివాలయ పోస్టులు భర్తీ చేసే క్రమంలో వేడుకున్నా వారి ఆవేదనను పరిగణనలోకి తీసుకోలేదు. భారీగా చేపట్టిన సచివాలయ ఉద్యోగుల నియామకాలు పూర్తయిన తర్వాత తాపీగా ఉద్యోగాలకు కూడా ఈడబ్ల్యూఎస్ అమలు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

జగన్ చెప్పిన అబద్ధం!

"ఈబీసీలకు ఏ రకంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఇవ్వాలనే విషయమై కేంద్ర ప్రభుత్వం విధానం ప్రకటించింది. రాజ్యాంగం ప్రకారం కేంద్రం నుంచి అది ఇక్కడికి వచ్చింది. ఎవరికంటేవారికి వారి ఇష్ట ప్రకారం అగ్రవర్ణాలవారికి 5 శాతం ఒకరికి, 6 శాతం ఒకరికి, 8 శాతం ఒకరికి ఇచ్చే అధికారం ఎవరికీ లేదు. అదేమైనా ఉందంటే...అది ఏరకంగా జరుగుతుందంటే...అగ్రవర్ణాల్లో ఆర్థికంగా వెనుకబడిన కులాలు ఎవరైతే ఉంటారో... ఆ 10 శాతం వారందరికీ వస్తాయి. ఈబీసీ కులంలో ఉన్నా...ఒక కులానికి 5 శాతం, ఒక కులానికి 6 శాతం, ఒక కులానికి 1 శాతం ఇచ్చే అధికారం ఎవరికీ లేదు."

– అసెంబ్లీ సాక్షిగా 2019 జూలైలో సీఎం జగన్ చేసిన వ్యాఖ్యలు

కేంద్రం చెప్పిన వాస్తవం

"రాష్ట్ర ప్రభుత్వోద్యోగాల్లో, విద్యాసంస్థల్లో ఓబీసీలకు రిజర్వేషన్ కల్పించేందుకు ఎలాంటి అనుమతీ అవసరం లేదు. అగ్రవర్ణ పేదలకు (ఈడబ్ల్యూఎస్) 10 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చట్టం చేశాం. సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించే అధికారం రాష్ట్రానికి ఉంది"– రాజ్యసభ వేదికగా బుధవారం కేంద్రం స్పష్టీకరణ

## ఖమ్మం టిడిపి బహిరంగ సభకు కాప్రా తెలుగు తమ్ముళ్లు



**కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్,21:**

తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజు అధ్యక్షతన నిర్వహిస్తున్న ఖమ్మం భారీ బహిరంగ సభకు ఉప్పల్ నియోజకవర్గం,డాక్టర్ ఏ ఎస్,రావు నగర్ డివిజన్ నుండి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు జమ్మిగడ్డలో ఉన్నటువంటి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి భారీ ర్యాలీగా తరలి వెళ్లారు.తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నీరుకొండ సతీష్ బాబు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నాగేశ్వరరావు,హరి,వాసు,తిరుపతిరావు,కాట్రాజ్, రాజు నాయక్,రవి నాయక్,సురేష్ పండితు రావు,భాస్కర్,రాంబాబు తదితరులు ఖమ్మం బహిరంగ సభకు బయలుదేరి వెళ్లారు.

## పోలీస్ కానిస్టేబుల్ ఈవెంట్స్ లో రన్నింగ్ చేస్తుండగా క్రింద పడిపోయి మృతి చెందిన సతీష్

**-మృతి చెందిన సతీష్ కు నివాళులర్పించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల ఆయిలయ్య**



**యాదాద్రి వార్త మిర్రర్:**

యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామానికి చెందిన ముదుగుల సతీష్ ప్రజాశక్తి రిపోర్టర్ నల్లగొండలో జరిగిన పోలీస్ కానిస్టేబుల్ ఈవెంట్స్ లో రన్నింగ్ చేస్తుండగా కింద పడిపోవడంతో హాస్పిటల్కు తీసుకు వెళ్తుండగా మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య సతీష్ మృతదేహానికి నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో వంగపల్లి కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**-ప్రతిభ గల విద్యార్థులకు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ అండగా ఉంటుంది**



**యాదాద్రి వార్త మిర్రర్:**

యాదాద్రి భువనగిరి జిల్లా నాంచారిపేటకు చెందిన గంధమల్ల భవాని అమెరికాలో ఎంబీఏ చదివేందుకు వెళ్తోంది. ఆమెకు ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ తరఫున విమాన ఖర్చుల కోసం రూ.లక్ష సాయం చేశారు.ఆమె ఉన్నత చదువులు చదివి అనుకున్న లక్ష్యాలకు చేరుకోవాలి అన్నారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

## హన్మ కొండ బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

**-రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్**




**యాదాద్రి వార్త మిర్రర్:**

హన్మకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో బి.జె.పి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అధ్యక్షతన జరిగిన జిల్లా బి.జె.పి కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాజీ మంత్రి హుజురబాద్ శాసనసభ సభ్యులు ఈటెల రాజేందర్ బి.జె పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి బి.జె పి రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ రామారావు జిల్లా బి.జె.పి ఇంచార్జ్ మురళీధర్ గౌడ్ ,మాజీ శాసనసభ సభ్యులు ధర్మ రావు బిక్షపతి ముదిరాజ్ తో కలసి హాజరైన బి.జె.పి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్.

## చెట్లే జీవకోటి ప్రాణాధారం

**-ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి కాలుష్యాన్ని నివారించాలి**
**-తలకొండపల్లి ఎం ఆర్ ఓ కృష్ణ**
**-టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనివాస్**



**తలకొండపల్లి వార్త మిర్రర్ డిసెంబర్ 21:**

ఈరోజు తలకొండపల్లి ఎంఆర్ఓ కార్యాలయం దగ్గర టిఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఎం ఆర్ ఓ కృష్ణ మాట్లాడుతూ మొక్కల పెంపకంలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కృషి చేయాలని పిలుపునిచ్చారు మొక్కల పెంపకంలో అనేక ప్రయోజనాలు ఉన్నాయని మనిషి జీవించడానికి ముఖ్యమైన గాలిని చెట్లు అందిస్తాయని మొక్కల పెంపకాన్ని బాధ్యతగా తీసుకోవాలని సూచించారు మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి కాలుష్యాన్ని నివారించాలని కోరారు చెట్లు తుఫాను నీటి ప్రవాహాన్ని తగ్గిస్తాయని జలమార్గంలో కోతను కాలుష్యాన్ని తగ్గిస్తాయని టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్ మాట్లాడుతు పచ్చని చెట్ల మధ్య గడపడం వల్ల వచ్చేది తగ్గి జీవితం సుఖమయం చేస్తుందని తెలిపారు ఇంటింటా చెట్లు నాటి సమాజాన్ని హరితవనంగా మార్చాలన్నార.కార్యక్రమంలో టి ఎస్ ఎస్ ఓరాష్ట్ర కార్యదర్శి ఆర్మీ వెంకటేష్ ఎం ఆర్ ఓకార్యాలయం అధికారులు మీసాల శివయ్య మాతే యాదయ్య. మలేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన







**కడ్తాల్ వార్త న్యూస్ డిసెంబర్ 21:**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని పత్రీజీ స్మారక జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ని గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు కడ్తాల్ జెడ్పిటిసి సీఐ జాల ఉపేందర్. జర్పుల దశరథ్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ క్రీడలు మనిషికి మానసికంగా, శారీరకంగా, అలసటను దూరం చేస్తాయని అన్నారు. మానవుని జీవితానికి రోజు ఉండే బిజీ లైఫ్ లో క్రీడలు తప్పనిసరిగా అవసరమని తెలిపారు. ఈరోజు జరిగిన ఈ టోర్నమెంట్లో మొదటి మ్యాచ్ పొలిటికల్ వర్సెస్ పోలీస్ మధ్య జరిగింది. ఈ మ్యాచ్లో పొలిటికల్ లీడర్స్ పైన పోలీస్ లు విజయం సాధించారు. విజయం సాధించిన పోలీస్ జట్టుకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జడ్పిటిసి 5,116 వేల రూపాయల పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి చేతులు మీదుగా సీఐ ఉపేందర్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య ఎంపీటీసీలు గోపాల్ మంజుల చంద్రమౌళి ఎంపీడీవో రామకృష్ణ ఏపీవో మధుసూదనా చారి ఐక్యవేదిక అధ్యక్షుడు రాఘవేందర్ సర్పంచులు హంస మోతియా యాదయ్య ఉప సర్పంచ్లు శారదా పందు రామకృష్ణ డైరెక్టర్లు సేవ్య నాయక్ వెంకటేష్ వార్డు సభ్యులు శ్రీను భీమన్ లక్ష్మణ్ శంకర్ నాయకులు గోపాల్ జగన్ రాజు కిషన్ ప్రవీణ్ దామోదర్ రెడ్డి ట్రస్టు మెంబర్స్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యాలయాలకు చిరునామాగా అభివృద్ధి పథంలో మహేశ్వరం...సబితా ఇంద్రారెడ్డి

**-మహేశ్వరం నియోజకవర్గములో మరో అతి పెద్ద విద్యాలయం**
**-తుక్కుగుడాలో పాలిటెక్నిక్ కళాశాల మంజూరు**
**-మరో అతి పెద్ద విద్యాలయం.కందుకూరులో మెడికల్ కళాశాలను మంజూరు**





**రంగారెడ్డి రూరల్.వార్త మిర్రర్:**

మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరులో 2 కోట్ల నిధులతో 8 తరగతి గదులు,కాంపౌండ్ వాల్,మరుగుదొడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతు ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు తెలంగాణ విద్యార్థి ప్రపంచంతో పోటీ పడేలా తయారు కావాలన్నదే ముఖ్యమంత్రి ఆకాంక్ష అన్నారు.మహేశ్వరం నియోజకవర్గములో మరో అతి పెద్ద విద్యాలయం.కందుకూరు లో మెడికల్ కళాశాలను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల తరుపున ధన్యవాదాలు తెల్పిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి. 8 ఏళ్లలో కేజీ టూ పీజీ ఉచిత విద్యలో భాగంగా వెయ్యి గురుకులాలు ఏర్పాటు చేయగా 5 లక్షల మంది అందులో విద్యానభ్యసిస్తున్నారు.1150 గురుకులాలను ఇంటర్ వరకు అప్ గ్రేడ్ చేయగా 85 డిగ్రీ కళాశాలలు 2 పీజీ 2 లా కళాశాలలు ఏర్పాటు చేసిన ఘనత ఈ ప్రభుత్వానిది.కళ్యాణ లక్ష్మితో బాల్య వివాహాలు ఆగిపొగఉన్నత విద్యలో అమ్మాయిల సంఖ్య పెరిగింది అందువల్లనే మహిళ యూనివర్సిటీ ఏర్పాటు చేసారు కేసీఆర ప్రజాప్రతినిధులు తమ ప్రాంతాల్లో పాఠశాలలు కళాశాలలు సందర్శించి సమస్యలు ఉంటే పరిష్కరించండి బొకేలు శాలువలు వద్దు వచ్చే నూతన సంవత్సరము నుండి పుస్తకాలు విద్యార్థుల సౌకర్యాలపై దృష్టి పెట్టండి. జీవితంలో ఇంటర్ టర్నింగ్ పాయింట్ ఇక్కడే సరైన దిశగా అడుగులు వేస్తే భవిష్యత్తు బంగారుమయం అవుతుందన్నారు.ప్రతి కళాశాలలో ఒక కౌన్సిలర్ ఇంటర్ బోర్డులో సైకాలజిస్టు అందుబాటులో ఉంటారు. ఒక్కొక్కరికి 20 లక్షల ఓవర్సీస్ స్కాలర్ షిప్ లు ఇస్తూ మన విద్యార్థుల విదేశీ విద్యకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు విద్యాలయాలకు నిలయంగా మారుతున్న మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా విద్య కోసం కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేస్తున్నాం అందులో భాగంగా నియోజకవర్గములో 4 జూనియర్ కళాశాలలకు 6 కోట్ల 55 లక్షలతో నూతన తరగతి గదులు కాంపౌండ్ వాల్ లు ఇతర పనులు చేపడుతున్నాం అని మీర్పేట్ లొ నూతన జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి 1 కోటి 35 లక్షల 66 వేల రూపాయల నిధులు విడుదల కాగా కందుకూరు లో 8 తరగతి గదులు కాంపౌండ్ వాల్ మరుగుదొడ్ల నిర్మాణానికి 2 కోట్లు మహేశ్వరం జూనియర్ కళాశాలలో 4 అదనపు తరగతి గదులు,మరుగుదొడ్ల నిర్మాణాలకు 1 కోటి 20 లక్షలు సరూర్ నగర్ జూనియర్ కళాశాలలో 2 కోట్లతో అదనపు తరగతి గదులు,కాంపౌండ్ వాల్ లు మరుగుదొడ్ల నిర్మాణానికి రెండు కోట్లు మంజూరు అయ్యాయి. నియోజకవర్గములో 4 కోట్లతో డైట్ కళాశాల,4 కోట్లతో జిల్లా గ్రంథాలయం మహేశ్వరం డిగ్రీ కళాశాలకు 1 కోటి నిధులు మంజూరు చేసామని మంత్రి తెలిపారు.మహేశ్వరం మోడల్ స్కూల్ కు 4 కోట్లతో ఒక ఫ్లోర్,హాస్టల్ కాంపౌండ్ వాల్ సుందరికరణ పనులు చేపడుతున్నామని మంత్రి తెలిపారు మహేశ్వరం కేజీబివి పాఠశాలకు 5 లక్షల 50 వేలు రెండు కోట్ల 30 లక్షలతో జూనియర్ కళాశాల భవనానికి కందుకూరు కేజీబివి జూనియర్ కళాశాలకు 1 కోటి 35 లక్షలు,బ్యాలెన్స్ వర్క్ మరమ్మతులకు 26 లక్షల 55 వేలు,67 లక్షల 90 వేలు ఫర్నిచర్ కు మంజూరు చేశామన్నారు.బీసీ డిగ్రీ కళాశాల కూడా మంజూరు అయ్యింది తుక్కుగుడా లో పాలిటెక్నిక్ కళాశాల మంజూరు తుక్కుగుడలో 52 కంపెనీలు ఏర్పాటు అయ్యాయి ఈ ప్రాంతంలో ఫార్మా కంపెనీలు వస్తున్నాయి రానున్న కాలంలో ఇక్కడి యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. అని మంత్రి అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ అనిత రెడ్డి జడ్పీటీసీ జంగారెడ్డి ఎంపీపీ జ్యోతి ,వైస్ ఎంపీపీ శమంత ప్రభాకర్ రెడ్డి మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి సొసైటీ చైర్మన్ శేఖర్ పార్టీ అధ్యక్షులు జయేందర్ సర్పంచ్లు ఎంపీటీసీలు లెక్చరర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ జగన్ 50వ జన్మదిన వేడుకలు




**ఇబ్రహీంపట్నం, వార్తమిర్రర్ డిసెంబర్ 21:**

ఇబ్రహీంపట్నం కట్ట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్.బుధవారం నాడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి 50వ పుట్టిన రోజు సందర్భంగా జిల్లా నాయకుడు తాళ్ల అఖిలేష్ గౌడ్ ఆధ్వర్యంలో కట్ట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా హాజరు అయిన రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సీఎం జగన్ తండ్రికి తగ్గ తనయుడిలా ప్రతి గ్రామంలో వాలేంటర్స్ ను నియమించి ప్రజల ఇంటి దగ్గరకే వెళ్లి సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా అందేలా పాలన చేస్తున్న గొప్ప ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. దేశంలోనే అతి తక్కువ సమయంలో మంచి ముఖ్యమంత్రి గా పేరు తెచ్చుకున్న డైనమిక్ ముఖ్యమంత్రి వైయస్ జగన్ అన్నారు. అలాంటి నాయకుడు పాలనలో తెలంగాణ రాష్ట్రం లోరావాలి జగన్ కావాలి అనే నినాదం వినిపిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్ళీ ముఖ్యమంత్రి గా బారి మెజార్టీ సీట్లతో గెలుపొంది జాతీయ నేతగా వివిధ రాష్ట్రలో వైయస్ జగన్ నాయకత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపేతం కావాలి జాతీయ పార్టీగా గుర్తింపు పొందాలే దివించాలి అని కట్ట మైసమ్మ దేవతకు ప్రత్యేక పూజలు చేసి కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మంచాల మండలం అధ్యక్షుడు నేనవత్ శ్రీనివాస్ నాయక్,మంచాల మండలం యువజన విభాగం నాయకుడు లొంగరి యాదగిరి,సీనియర్ నాయకులు కర్నాటి ముఖేష్ గౌడ్,బూడిద మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దశ దిశ కర్మలో పాల్గొన్న మాజీ గ్రంథాలయ డైరెక్టర్ వస్పుల జంగయ్య

**ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 21:**



రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ మున్సిపాలిటీ పరిధిలో మాజీ సర్పంచ్ గుజ్జరి పెద్దయ్య దశ దిశ కర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ గ్రంథాలయ డైరెక్టర్ వస్పుల జంగయ్య చితారంజన్ దాస్ ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 118 మీద అతి త్వరలో అలైన్మెంట్ తీసుకువస్తా..దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**రంగారెడ్డి రూరల్ వార్త మిర్రర్:**

ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గత నెల రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ నియోజకవర్గ పరిధిలోని రిజిస్ట్రేషన్ సమస్యలను పరిష్కారం చేస్తున్నట్టు 118 జీ. ఓ. ప్రకటించడం జరిగింది. అయితే ఓపెన్ ప్లాట్స్ రిజిస్ట్రేషన్ విషయంలో వివిధ కాలనీవాసులు పలు అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఓపెన్ ప్లాట్స్ ఉన్న వారికి కూడా జీ.ఓ. వర్తించేలా కృషి చేయడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే విదేశాల్లో ఉన్న వారు ఇక్కడికి రాకుండానే అఫిడవిట్ తో వారి ఇంట్లో ఉన్న కుటుంబసభ్యుల మీద రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని తెలిపారు. దాదాపు ఇప్పటికి 60% మంది మాత్రమే దరఖాస్తు చేసుకోవడం జరిగింది. కొంతమందికి అవగాహన లేకపోవడంతో మీ సేవ నందు దరఖాస్తు చేసుకోలేదు. కావున రిజిస్ట్రేషన్ విషయంలో ఎవరు ఎలాంటి అపోహ చెందకుండా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అతి త్వరలో అలైన్మెంట్ జీ.ఓ. తీసుకొనిరావడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే మిగిలి పోయిన కాలనీల వారికి కూడా అవకాశం కల్పించడం జరుగుతుంది అని తెలిపారు. నోటరీ ప్లాట్స్ విషయంలో కూడా ప్రభుత్వంతో చర్చలు జరపడం జరుగుతుంది అని దానికి కూడా ఒక పరిష్కారం తీసుకొనిరావడం జరుగుతుంది అని తెలిపారు. సంపూర్ణంగా పూర్తి అయ్యే వరకు మీకోసం నిరంతరం శ్రామిస్తూ ఉంటా అని హామీ ఇస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,నాయకులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,చిరంజీవి రాజిరెడ్డి,నల్ల రఘుమరెడ్డి మరియు కాలనీవాసులు హాజరయ్యారు.



## మరో విప్లవాత్మక పథకానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం

రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్:



తల్లీ బిడ్డల సంరక్షణ కోసం ఇప్పటికే అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం మరో విప్లవాత్మకమైన పథకానికి శ్రీకారం చుట్టింది అని టిఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ మాజీ ఇంచార్జ్,రాష్ట్ర కార్యదర్శి కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. బిడ్డ కోసం కెసిఆర్ కిట్ తల్లి కోసం న్యూట్రిషన్ కిట్ ఇప్పటికే కెసిఆర్ కిట్ అందజేస్తున్న ప్రభుత్వం లక్షలాదిమంది తల్లుల ఆదరణ పొందగా ఇదే స్ఫూర్తితో తాజాగా పౌష్టికాహార కిట్లకు రూపకల్పన చేసింది.పౌష్టికాహార లోపాలను తగ్గించడంతో పాటు మాతాశిశు మరణాలను తగ్గించడమే లక్ష్యంగా ప్రోటీన్స్ మినరల్స్ విటమిన్స్ లను పోషకాహారం ద్వారా అందించి రక్త హీనత తగ్గించడం హీమోగ్లోబిన్ శాతం పెంచడం న్యూట్రీషన్ కిట్ల లక్ష్యం. ఇందులో భాగంగా ఒక్కో కిట్‌కు రూ. 1962 తో రూపొందించి 50 కోట్లతో గర్భిణిలకు వరంగా అద్భుతమైన పథకం కేసీఆర్ న్యూట్రీషన్ కిట్స్ ను కాబోయే తల్లులకు నేడు 9 జిల్లాలో అనంతరం తెలంగాణ వ్యాప్తంగా గర్భిణిలుకు తెలంగాణా ప్రభుత్వం పంపిణీ చేయనుంది అని పాండురంగా రెడ్డిని తెలిపారు.

## చిన్న చర్లపల్లి బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయండి



కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్21:

చిన్న చర్లపల్లి బ్రిడ్జి పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని కాప్రా సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం,జలమండలి అధికారులను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఆదేశించారు.చిన్న చర్లపల్లి నుంచి ఇందిరమ్మ గృహకల్ప దారిలో నిధులు మంజూరైన పనులు ఎందుకు చేపట్టలేదని సర్కిల్ అధికారులను ప్రశ్నించారు.తాగునీటి పైప్ లైన్ల మార్పు సంబంధించిన సమస్యతో జాప్యం కొంత ఏర్పడిందని ఇంజనీరింగ్ ఈ ఈ హరిలాల్ పేర్కొనడంతో జలమండలి డిజిఎం సతీష్ కుమార్ ను ఫోన్లో మాట్లాడి పనులు ముందుకు సాగేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ధన్పాల్ రెడ్డి,ఎంపల్లి పద్మా రెడ్డి,గరిక సుధాకర్,దప్పు గిరిబాబు,అనిల్,జౌండ్ల ప్రభాకర్ రెడ్డి,నేమూరి మహేష్ గౌడ్,కడియాల బాబు, జవండ్ల వేణుగోపాల్ రెడ్డి,గంప కృష్ణ,సారా వినోద్ ముదిరాజ్,రెడ్డి నాయక్,రాధాకృష్ణ,ఉపేందర్ నంది కంటి శివ,తదితరులు పాల్గొన్నారు.



## నాచారంలో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు

నాచారం,వార్త మిర్రర్,డిసెంబర్21:

డివిజన్లోని బాబా నగర్ లో ప్రి క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరిగాయి.ఈ సంబరాలకు బిఎల్ఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ ఉప్పల్ సీనియర్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా అందరికీ అడ్వాన్స్ హ్యాపీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.అంతే కాకుండా తమ ట్రస్ట్ ద్వారా ఎవరికి ఏ ఆపద వచ్చిన ఆదుకోవడానికి ముందు ఉంటామని,ముఖ్యంగా విద్య,వైద్య రంగాలలో సహాయ,సహకారాలు అందించడంలో ముందుంటామని,ఈ విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని తెలిపారు.ముఖ్యంగా పేద విద్యార్థులు ఎవరైనా మెడిసిన్ సీట్ సాధిస్తే, చదువుకునే ఐదు సంవత్సరాల పూర్తి కోర్సుకయ్యే ఖర్చు అంతా తమ ట్రస్టు ద్వారా భరిస్తామని మరోసారి చెప్పారు.అలాగే పేద ప్రజలు ఎవరైనా క్యాన్సర్ లాంటి పెద్ద పెద్ద అనారోగ్యాల బారిన పడితే వారి వైద్యానికి అయ్యే ఖర్చును తాను భరిస్తామని హామీ ఇవ్వడంతో అక్కడున్న ప్రజానీకమంతా సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి అక్కడికి వచ్చిన ప్రజలతో క్రిస్మస్ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాజన్ శేఖర్,ఉప్పల్ బి ఆర్ఎస్ నాయకులు భాస్కర్,శేఖర్ గౌడ్,బాబా నగర్ చర్చ్ పాస్టర్ రమేష్ పెద్ద ఎత్తున పాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం బహిరంగ సభలో పాల్గొన్న తలకొండపల్లి మండల అధ్యక్షుడు దేవేందర్ యాదవ్

తలకొండపల్లి వార్త మిర్రర్ డిసెంబర్ 21:




ఖమ్మం బహిరంగ సభ లో పాల్గొన కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి టీడీపీ మండలం అధ్యక్షులు దేవేందర్ యాదవ్ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు రమేష్ యాదవ్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి పరమేష్ పాల్గొన్నారు.

## అనుమతి రాని కళాశాలలో చదువుతున్న ఇంటర్ విద్యార్థులకు పరీక్షలకు అనుమతి ఇవ్వాలి




ఎస్.ఎఫ్. మిర్యాలగూడ వార్త మిర్రర్ ,ారత విద్యార్థి ఫెడరేషన్, మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్ పత్రిక ప్రకటన లో తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రంలో మిక్సిడ్ ఆక్యుపెన్సీ కల్గి ఉన్నారనే పేరుతో తెలంగాణ రాష్ట్రంలో465 ఇంటర్మియేట్ కళాశాలలకు బోర్డు అఫ్లియేషన్ ఇవ్వలేదని ఈ కళాశాలలో చదువుతున్న 80, వేల మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్ష ఫీజులు కట్టలేదని ఈ నెల 22 తో 1000 రూ ఫైన్ తో ,28 వ తేదీ నాటికి 5000 ఫీజు ఫైన్ తో చివరి అవకాశం ఉందని కానీ ప్రభుత్వం ఈ కళాశాలలపై ఏలాంటి నిర్ణయం తీసుకోలేదని, విద్యా సంవత్సరం ప్రారంభంలో తనిఖీలు చేసి నిబంధనలు ప్రకారం నడిచే కళాశాలలకు అనుమతులు ఇవ్వాలి కానీ ఇంటర్ బోర్డు నిర్లక్ష్యం వహించి పరీక్షలు దగ్గరకు వస్తున్న సమయంలో పరీక్ష ఫీజులు కట్టించుకోకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురి చెయడం సరికాదని ఎస్.ఎఫ్.ఐ. రాష్ట్రవ్యాప్తంగా సుమారు. 80 వేల మంది విద్యార్థులు నష్టపోకుండా చర్యలు తీసుకోకుంటే ఎస్.ఎఫ్.ఐ.ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జగన్ నాయక్ ,సంపత్ వీరన్న, కోటి ,తరుణ్, ఉపేందర్, వదుద్ ,సమాద్ తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కోర్టుల ద్వారానే సత్వరన్యాయం

ఇబ్రహీంపట్నం, వార్త మిర్రర్ డిసెంబర్ 21:

కక్షిదారులకు సత్వర న్యాయం కోసమే అదనపు కోర్టులు ఏర్పాటవుతున్నాయని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభినంద్ కుమార్ శావ్లి, జస్టిస్ అభిషేక్ రెడ్డి అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. హరిక్రిష్ణ భూపతి అధ్యక్షతన ఇబ్రహీంపట్నంలో అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనం డిజిటల్ విధానంలో బుధవారం జస్టిస్ అభినంద్ కుమార్ శావ్లి, జస్టిస్ అభిషేక్ రెడ్డి, హైకోర్టు రిజిస్ట్రార్ రమాకాంత్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసుల సత్వర పరిష్కారం కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. న్యాయవాదులు సహకరించాలన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ బార్ అసోసియేషన్ కోరగానే అనేక ఇబ్బందులున్నా ప్రత్యేక చొరవ తీసుకుని ప్రస్తుత భవనాన్ని కోర్టుకి కేటాయించామన్నారు. మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామన్నారు. శాశ్వత భవన నిర్మాణానికి మూడెకరాల స్థలం కేటాయింపునకు కలెక్టర్ ప్రతిపాదనలు సిద్ధం చేశారని, త్వరలోనే ఆ ప్రక్రియ పూర్తవుతుందని హామీ ఇచ్చారు. అనంతరం జస్టిస్ అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు అవసరాల దృష్ట్యా కోర్టు భవనం కోసం ఐదెకరాల స్థలం ఇప్పించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యేని కోరారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోర్టు హాలులో



జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి తిరుపతి.. సీనియర్ సివిల్ జడ్జి ఇందిర.. నాగరాజు, అనామిక, ఎసిపి ఉమామహేశ్వర రావు.. ఎమ్మార్వో, ఎంపిడిఓ, ఎంపీపీ కృపేష్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాదన్న, సుధాకర్ రెడ్డి, రవికిరణ్..సిహెచ్ రవి, న్యాయవాదులు సుగుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నెర్రపల్లి రైతుల భూములు తీసుకోవడం ప్రభుత్వం విరమించుకోవాలి

ఇబ్రహీంపట్నం, వార్త మిర్రర్ డిసెంబర్ 21:

రెవెన్యూ డివిజనల్ అడిషనల్ అధికారి అమరజ్యోతికి సిపిఎం పార్టీ తరపున బుధవారం సిపిఎం నాయకులు వినతి అందజేయడం జరిగింది.

ఇబ్రహీంపట్నం మండలం నెర్రపల్లి రైతుల భూములు తీసుకునే ఆలోచన విరమించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామేల్, ఇబ్రాహీంపట్నం మండల కార్యదర్శి జంగయ్య డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పార్టీ ఇబ్రహీంపట్నం మండల కమిటీ ఆధ్వర్యంలో తుర్క యాంజల్ లోని రెవెన్యూ డివిజనల్ అడిషనల్ అధికారి అమర జ్యోతికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండలం నెర్రపల్లి గ్రామ సర్వేనెంబర్ 14లో తేదీ.04.05.1994 లో 60 ఎకరాల భూమిని 63 మంది రైతులకు సీలింగ్ పట్టా సర్టిఫికెట్లు ప్రభుత్వమే ఇచ్చిందన్నారు. ఆ భూములను తీసుకోవడం సరైనది కాదు. భూములు ఇస్తే ప్రతి కుటుంబానికి 400 గజాల ఇంటి స్థలం ఇస్తామని ఇబ్రహీంపట్నం తహశీల్దార్ గారు నెర్రపెల్లి గ్రామ రైతులతో మాట్లాడడం అలాంటి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని తెలిపారు. 28 సంవత్సరాలుగా ఆ భూమిలో జీవనం కొనసాగిస్తున్న రైతులను రోడ్డుపాలు చేయొద్దని ఆ రైతులకు వెంటనే తెలంగాణ



పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శివర్గ సభ్యులు గణేష్, బుగ్గరాములు, లింగస్వామి, మండల నాయకులు పంది జంగయ్య, రామకృష్ణారెడ్డి, రమేష్ యాదగిరి రైతులు నరసింహ, కృష్ణ, రంగయ్య, మౌలానా, కిష్టయ్య, చాంద్ పాషా, పద్మమ్మ, గిరి, మహేష్, మైసయ్య, పెంటయ్య, బ్సత్తయ్య, దాసు, అబ్బయ్య,

## కల్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డలకు ఒక వరం

–డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 21:

మెట్టుపల్లి పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 51,05,916 రూపాయల విలువగల 51 కళ్యాణ లక్ష్మి చెక్కులను అందచేసిన డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.ఈ సందర్భంగా డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దు అనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు.

## ఇబ్రహీంపట్నం చెరువులో గుర్తుతెలియని శవం లభ్యం

ఇబ్రహీంపట్నం, వార్త మిర్రర్ డిసెంబర్ 21:



ఇబ్రహీంపట్నం చెరువు, ఉప్పరిగూడ రోడ్డు పోచమ్మ గుడి వద్ద మడుపు గోపాల్ అను వ్యక్తి తన యజమాని రామ్ రెడ్డి లాండ్ లో పైప్ లైన్ కోసం జెసిబి తో అక్కడే పని చెపిస్తుండగా దురువాసన రావడం తో అక్కడికి వెళ్ళి చూడగా ఒక గుర్తు తెలియని మగ మనిషి చనిపోయి ఉన్నది గమనించి తన యజమానికి చెప్పగా రామ్ రెడ్డి ఇబ్రహీంపట్నం పోలీస్ వారికి ఇచ్చిన సమాచారం మేరకు అక్కడికి వెళ్ళి చూడగా నీటిలో వ్యక్తి చనిపోయి కుళ్ళిన స్తితిలో పైకి తేలుతున్నాడని గమనించి వయస్సు సుమారు 35-40 సం. మరియు అతనికి మృతదేహంపై నల్లని స్పోర్ట్స్ పాంట్ కలదు. మృతదేహాన్ని ఒస్మానియా ఆసుపత్రికి తరలించి, కేసు నమోధు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ తెలపడం జరిగింది.

## 18 సంవత్సరాల నిండిన విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన సదస్సు



పెబ్బేరు. (వార్త మిర్రర్) 21 .న్యూస్ తెలంగాణ

రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మాత్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం బుధవారం. పెబ్బేరులోని మత్స్య యూనివర్సిటీలో 18 ఏళ్ల నిండిన విద్యార్తిని, విద్యార్థులు భావి భారత ఓటర్లుగా నమోదు చేసుకోవాలనే కార్యక్రమం పై అవగాహన కల్పిస్తూ ,భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ప్రకారం ఓటర్లు గానమోదు చేసుకోవాలని ఇది రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుని పెబ్బేరు మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కోళ్ల వెంకటేష్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కర్ణ శ్రీ.సాయినాథ్, వైస్ చైర్పర్సన్ కర్ర స్వామి టిఆర్ఎస్ పార్టీ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు దిలీప్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ సీనియర్ నాయకులు బలరాం నాయుడు, సాయి రెడ్డి, మరియు విద్యార్థి నాయకులు నాగరాజు టిఆర్ఎస్ పార్టీ నాయకులు గోకం భాస్కర్ నడిమింటి కురుమూర్తి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు..

## పాఠశాలను తనిఖీ చేసిన విద్యాధికారి. జయరాములు




పెబ్బేరు ( వార్త మిర్రర్ ) 21 న్యూస్ పెబ్బేరు

మండల పరిధిలోని బునియాదిపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను మండల విద్యాధికారి జయరాములు,సీఎంఓ యుగంధర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారని ప్రధానోపాధ్యాయులు ఎండి.మైనుద్దీన్ తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. తరగతి గదిలో పాఠాలు చెప్పే తీరును పరిశీలించారు. విద్యార్థుల్లోని విద్యా ప్రమాణాల స్థాయి పరిశీలించారు.

సందర్శనలో భాగంగా మన ఊరు-మనబడి పనులను పరిశీలించి నాణ్యతతో మరమ్మత్తులు,అదనపు తరగతి పనులను పూర్తి చేయించాలని ఆదేశించారు.ప్రభుత్వం నిర్దేశించిన మెనూ సక్రమంగా అమలు చేయాలని,పాఠశాలలు పరిసరాలు, వంట షెడ్డు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.తరువాత ఎఫ్ఎల్ఎం కార్య క్రమంలో భాగంగా అన్ని తరగతులలో ఆంగ్లము, తెలుగు చదివించడం, రాయించడంతో పాటు గణిత చతుర్విధ ప్రక్రియలు పరిశీలించారు.ముఖ్యంగా ఒకటవ తరగతి పిల్లలు తమ పేర్లు ఆంగ్లంలో బోర్డుపై రాయటాన్ని ప్రశంసించారు. అన్ని తరగతుల యందు80% విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించారని సంతృప్తి చెంది ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

## చైతన్యపురి కాన్సర్ స్క్రీనింగ్ సెంటర్ నిర్వహించిన లయన్స్ క్లబ్ పాల్గొన జిన్నారంవిట్టల్ రెడ్డి




రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్...

ఎల్ బి నగర్ చైతన్యపురి డివిజన్ లో

లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కొత్తపేట మరియు డాక్టర్ ప్రియదర్శిని హెూమీయో కేర్ క్లినిక్ వారి ఆధ్వర్యములో ఎం న్ జె కాన్సర్ హాస్పిటల్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ సహకారముతో మొట్ట మొదటి సారి కాన్సర్ స్క్రీనింగ్ సెంటర్ నిర్వహించారు .ఈ కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ జిన్నారంవిట్టల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు .లయన్స్ క్లబ్ నుండి జిల్లా సెక్రటరీలు లయన్ రేణుక రెడ్డి లయన రమాదేవి రెడ్డి జిల్లా కాన్సర్ క్యాంప్స్ చైర్మన్ లయన్ నాగరాజు మల్యాలగారు లయన్ కందుకూరి శ్రీనివాస్ లయన్ అనురాధ లయన్ జ్యోతి సంపత్ లయన్ డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని మరియు లయన్ డాక్టర్ బి విజయ రంగ క్యాంపు నిర్వాహకులు సుమారు 150 కాలనీ వాసులకు పరీక్షలు నిర్వహించి వారికి రిపోర్ట్స్ ఇచ్చారు .ఇందులో అత్యాధునిక మొబైల్ బస్సు మెమోగ్రాం పాప్ స్మెర్ అల్ట్రా సౌండ్ మరియు ఓరల్ డెంటల్ చెకప్ చేసి అవసరమున్న వారికి ఉచిత చికిత్స చేయబడుతుంది .వచ్చిన ప్రజలు అంత ఉచితముగా చేస్తున్నందుకు లయన్స్ క్లబ్ సేవలు తమకు చాల ఉపోయోగపడుతున్నాయి అని పత్రిక ముఖంగా తెలియ పరిచారు .గతం లో కూడా లయన్స్ క్లబ్ కొత్తపేట తరపున ఉచిత కంటి పరీక్షలు ఆపరేషన్లు కంటి అద్దాలు దంత పరీక్షలు బిపి షుగర్ సంబంధిత హెల్త్ క్యాంప్స్ నిర్వహించారని గుర్తు చేసారు లయన్ డాక్టర్ ప్రియదర్శిని మరియు లయన్ డాక్టర్ బి విజయ రంగ లయన్స్ క్లబ్ సభ్యులతో మరింత ప్రజలు ఆరోగ్యాంగా ఉండేలా సేవ చేస్తామని తెలియ పరిచారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు రమణ రెడ్డి తదతరులు పాల్గొన్నారు

# మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ఆధ్వర్యంలో ఘ్రీ గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు







**నాచారం,వార్త మిర్రర్,డిసెంబర్21:**

ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ వివఎన్ఆర్ గార్డెన్స్ లో హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథి ఆర్చ్ బిషప్ కార్డినల్ పూల ఆంతోని ప్రార్ధనలతో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి.ఎమ్మెల్సీ రాజేశ్వరరావు, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ రాజీవ్ సాగర్,మాజీ మేయర్ రామ్మోహన్ మాట్లాడుతూనిరుపేదలు కూడా సంతోషంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అధికారికంగా పండుగలను నిర్వహిస్తుందని,అందుకే పేద కుటుంబాల్లో ఆనందం కోసం కానుకలు అందిస్తుందని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ పథకాలను కేంద్రంతో పాటు ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఫాస్టర్లు ఆరోగ్య రెడ్డి,తిమోతి,మాణిక్యాల రావు,దేవదానం,బిషప్ పాల్,బిషప్ రాజ్, చక్రపాణి,దానియేలు,శ్యామూల్, డిన్న,ఫిలిప్పీన్,ఎల్లాన్న కెన్నెడీ,ప్రభాకర్, పలు చర్చ్ ల పాస్టర్లు,పాస్టర్ అమ్మలు,కార్పొరేటర్లు స్వర్ణ రాజ్ శివమణి, బన్నాల గీత ప్రవీణ్,మాజీ కార్పొరేటర్లు గొల్లురి అంజయ్య, గంధం జ్యోత్స్న నాగేశ్వర్ రావు, మేకల హన్మంతు రెడ్డి,గోపు సదా నంద్,నందికొండ శ్రీనివాస్ రెడ్డి,విద్యాస్రవంతి,ప్రజాప్రతినిధులు,వివిధ డివిజన్ల,కాలనీల అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు,ఉద్యమ కారులు,నాయకులు,క్రైస్తవ సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ కానుకలను అందజేసిన ఎమ్మెల్యే భాస్కరరావు



**మిర్యాలగూడ వార్త మిర్రర్**

క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే పేద క్రైస్తవులకు దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం మిర్యాలగూడ పట్టణం షాబు నగర్ ఎ.ఆర్.సి గార్డెన్స్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మిర్యాలగూడ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు గారు, మున్సిపల్ చైర్ పర్సన్ తిరునగరు భార్గవ్ గారు, తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ చైర్మన్ తిప్పన విజయ సింహా రెడ్డి గారు, నల్గొండ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు పాల్గొని దుస్తులను పంపిణి చేసారు. అనంతరం ఏర్పాటు చేసిన క్రిస్మస్ కేక్ ను కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాల వారిని గౌరవిస్తూ ప్రభుత్వ పరంగా పండుగలు నిర్వహిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కి దక్కిందని అన్నారు, అనంతరం నిర్వహించిన విందు కార్యక్రమాలలో పాల్గొని సహ పంక్తి భోజనం చేసారు. కార్యక్రమంలో ఆర్.డి.ఓ చెన్నయ్య, ఎం.ర్.ఓ అనిల్, కౌన్సిలర్ మలగం రమేశ్, అమృతం సత్యం, సాదినేని శ్రీనివాస్, కర్నే గోవింద్ రెడ్డి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మోసిన్ అలీ, అడవిదేవులపల్లి మండల ఎంపీపీ ధనవత్ బాలాజీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటిక స్నానాల గదుల నిర్మాణాన్ని పరిశీలించిన మేయర్



**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్...**

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాథర్ గుల్ లో స్మశానవటిక స్నానాల గదుల నిర్మాణాన్ని పరిశీలించిన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. త్వరలోనే నిర్మాణం పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. స్మశాన వాటికకి వచ్చిన వారికి ఇబ్బందులు తలెత్తకుండా నాదర్ గుల్ లో స్మశానవాటికలో స్నానాలు గదులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈ జ్యోతి రెడ్డి, కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి గూడెపు ఇంద్రసేన తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి పథకం పేదింటి ఆడబిడ్డలకు ఒక వరం



**వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 21.**

**డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

మెట్టుపల్లి పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 51,05,916 రూపాయల విలువగల 51 కళ్యాణ లక్ష్మి చెక్కులను అందచేసిన డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.ఈ సందర్భంగా డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దు అనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు.

## చిరంజీవికి ధైర్యం చెప్పిన చిగురింత నరసింహా రెడ్డి



**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్...**

ఈ రోజు మహేశ్వరం నియోజకవర్గం లోని బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ని 13 వ డివిజన్ లోని బాలాజీ నగర్ కు చెందిన చిరంజీవి అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలుసుకొని ఆస్పత్రికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ధైర్యం చెప్పిన బడంగ్పేట్ నగర పంచాయతీ మాజీ వైస్ చైర్మన్ మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిగురింత నరసింహారెడ్డి ఆయన తో పాటు కో ఆప్షన్ మెంబర్ షకీల్ కాలనీ వాసులు పాల్గొన్నారు

## పూలే అంబేద్కర్ ఆశయాల కొనసాగింపుకై శిక్షణ తరగతులు



**వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 21.**

**ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్**

ఈదేశ ఔన్నత్యాన్ని పెంపొందించి అనగారిన వర్గాల హక్కులకై తమ జీవితాలను త్యాగం చేసిన మహానీయులు పూలే అంబేద్కర్ ఆశయాల కొనసాగింపులో భాగంగా చొప్పదండి మండలం గుంలాపూర్లో రెండు రోజుల శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ,అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్ స్పష్టం చేశారు.

బుధవారం జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు కొడిపెల్లి సురేష్ అధ్యక్షతన జరిగిన టివివైఎస్ నియోజకవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ రాజ్యాంగ రక్షణకై నిరంతర పోరాటాల ద్వారా యువతను, ప్రజలను చైతన్యవంతం చేస్తామని ఈనెల 22,23 న నిర్వహించనున్న శిక్షణ తరగతుల ద్వారా రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిలదీస్తామన్నారు.ఈ సమావేశంలో టివివైఎస్, టిపిఎస్ జేఏసీ జిల్లా అధ్యక్షులు కొంగర పవన్,బోనగిరి మల్లారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ చెవులమద్ది వినోద్, అధికార ప్రతినిధి చిర్ర చందు, జిల్లా ఉపాధ్యక్షుడు బరిగెల నరేష్, మండల అధ్యక్షులు బంగారు దీపక్, కొత్తూరి రాజేష్,సిద్దెంకి ఆదామ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులకు చేప పిల్లల పంపిణీ



**మిర్యాలగూడ వార్త మిర్రర్ :**

తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి పాటుపడుతుంది మిర్యాలగూడ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి పందిర్ల పల్లి చేరువులో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ చైర్మన్ తిప్పన విజయ సింహా రెడ్డి, నల్గొండ రైతు బందు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి చేప పిల్లలను చెరువులో వదిలారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్య కారులను ఆర్థికంగా ఆదుకునేందు కోసమే రాష్ట్ర సి.ఎం కేసీఆర్ సర్కార్ ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తుందని తెలిపారు...కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ ధనవత్ చిట్టిబాబు నాయక్, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, జిల్లా కో ఆప్షన్ సభ్యులు మోసిన్ అలీ, బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ బాసాని అలివేలు గిరి, బంటు రమేశ్, సర్పంచ్ దుండిగల యాదమ్మ శ్రీనివాస్, నాయకులూ పునాటి లక్ష్మీనారాయణ, పత్తిపాటి నవాబ్, మన్నెం లింగారెడ్డి, మెరుగు సంజయ్, మిర్యాలగూడ మండల పార్టీ అద్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, జెట్టి లింగయ్య, సర్పంచ్ దొండ రామరాజు, కునల గోపాలకృష్ణ, కామిశెట్టి శ్రీనివాస్, బంటు సైదులు, యర్రబోతు సంజీవ రెడ్డి, అన్నెపర్తి గంగాధర్ చౌదరి, చిమట ఎర్రయ్య, బంటు చంద్రశేఖర్, షైక్ అజీజ్, చిమట ఆంజనేయులు, కొండేటి రవి, కొండేటి నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి అడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణాలక్ష్మి పథకం గొప్ప వరం....సబితా ఇంద్రారెడ్డి



**రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్...**

పేదింటి అడబిడ్డల పెళ్లిళ్లకు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణాలక్ష్మి పథకం గొప్ప వరం అని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. కందుకూరు మండలంలో 22 మంది లబ్ధిదారులకు మంత్రి కళ్యాణాలక్ష్మి చెక్కులను అందజేసారు. ఈ సందర్భంగా నూతన జంటలకు మంత్రి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ పథకంతో సమాజంలో ఎన్నో మార్పులు వస్తున్నాయన్నారు.నేడు రాష్ట్రంలో యూనివర్సిటీలు పెద్ద సంఖ్యలో అమ్మాయిలతో నిండాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ అనిత రెడ్డి జడ్పీటీసీ జంగారెడ్డి ప్రజాప్రతినిధులు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి మహాజన సంఘ భవన నిర్మాణానికి 10 లక్షలు విడుదల చేస్తానని హామీ.



**భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**యాదాద్రి వార్త మిర్రర్:**

పద్మశాలి మహాజన సంఘం ప్రతినిధుల బృందం అధ్యక్షులు సీత శ్రీరాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తడాఖా వెంకటేశ్వర్లు నాయకత్వంలో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీ కలిసి పద్మశాలి మహాజన సంఘం ప్రతినిధుల బృందం వినతి పత్రం అందజేసి సంఘ భవన నిర్మాణానికి ఎంపీ అభివృద్ధి నిధుల నుంచి పది లక్షల రూపాయలను విడుదల చేయాల్సిందిగా వినతిపత్రం అందజేశారు వెంటనే స్పందించిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి మహాజన సంఘ భవన నిర్మాణం కు 10 లక్షల రూపాయలు విడుదల చేస్తానని తమ సహకారం చేనేత సమాజానికి ఎప్పుడూ ఉంటుందని విశ్వాసం కల్పించారు ఈ సందర్భంగా పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులతో పాటు కాంగ్రెస్ నేత తడక వెంకటేశ్వర్లు ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు

## వెంకటరావు పేట గ్రామంలో పూర్తి ఇండ్ల నిర్మాణానికి చేయూత

**జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఉప్పల చారిటబుల్ ట్రస్టు అధినేత**

**తలకొండపల్లి వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 21**



రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఈరోజు నిరుపేద కుటుంబానికి చెందిన 1) పాప కంటి రాములు ఇంటి నిర్మాణాన%శీ% కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జడ్పిటిసి వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా సిమెంట్ ఇటుక ఇప్పించడం జరిగింది నిరుపేద కుటుంబానికి పాప కంటి రాములు కుటుంబ సభ్యులు జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్ వార్డు సభ్యులు శ్రీను రాము తదితరులు పాల్గొన్నారు

# క్రిస్టియన్లకు అండగా ప్రభుత్వం





**-అన్ని మతాలకు ప్రభుత్వం సమప్రాధాన్యత**
**-క్రిస్మస్ వేడుకలను క్రిస్టియన్లు సుఖ సంతోషాలతో జరుపుకోవాలి**
**-ప్రతి ఒక్క కులస్తులకు ఆర్థికంగా అభివృద్ధి చేయాలని కేసీఆర్ కృషి**
**- తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పేద క్రైస్తవులకు అందిస్తున్న దుస్తుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**

లదేవరకొండ డిసెంబర్ 21 వార్త మిర్రర్ :

ప్రభుత్వం క్రిస్టియన్లకు ప్రభుత్వం అండగా ఉంటుందని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం దేవరకొండ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం పేద క్రిస్టియన్లకు అందిస్తున్న బట్టలను ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాలకు ప్రభుత్వం సమప్రాధాన్యత ఇస్తుంది అని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో క్రిస్టియన్లకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు.క్రిస్మస్ పండుగ సందర్భంగా నియోజకవర్గంలోని క్రిస్టియన్లకు రూ. 2లక్షలతో క్రిస్టియన్లకు విందు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.నియోజకవర్గంలో 1000మంది పేద క్రిస్టియన్లకు బట్టలు పంపిణీ చేయడం జరిగింది అని ఆయన తెలిపారు. క్రిస్టియన్ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది అని అన్నారు.చర్చిలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.పాస్టర్లకు కూడా మౌజంలాలగా గౌరవ వేతనం ఇచ్చే దిశగా ప్రభుత్వ%శీ% ఆలోచిస్తుంది అన్నారు.అందరూ సర్వ మతాల ప్రజలు ఆరోగ్యం గా ఉండేలా ప్రార్థనలు చేయాలని ఆయన కోరారు.క్రిస్మస్ వేడుకలను క్రిస్టియన్లు సుఖ సంతోషాలతో జరుపుకోవాలి కోరారు.క్రీస్తు బోదనలకు అనుగుణంగా ప్రజలు అందరు శాంతి మార్గంలో నడవాలని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత కేసీఆర్ రాష్ట్రం సుభిక్షంగా శాంతియుతంగా సమైక్యంగా ఉండటం కోసం అన్ని కుల,మతాలను గౌరవిస్తూ ప్రభుత్వం తరపున ఒక కానుక ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కానుకలను అందిస్తుందని అన్నారు.వారి యొక్క నమ్మకాన్ని విశ్వాసాన్ని విలువను గౌరవిస్తూ ముస్లింలకు రంజాన్ పండుగ సందర్భంగా, క్రైస్తవులకు క్రిస్మస్ సందర్భంగా దుస్తుల పంపిణీ ప్రేమ విందు మరి హిందువులకు బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్నారు ఇలాంటి కార్యక్రమాలు దేశంలో ఎక్కడా లేవు అని ఆయన తెలిపారు.పండుగ అంటే మనం ఒక్కరమే చేసుకుంటే పండుగ కాదు మన ప్రక్కన ఉన్న వారితో కలిసి చేసుకోవాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు చాలా అదృష్టవంతులు, క్రైస్తవులకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా చూసుకునే సమాధానం మన కేసీఆర్ కి మాత్రమే ఉంది, ఒకప్పటిలా కాకుండా క్రైస్తవుల స్వేచ్ఛగా ఉంటున్నారు అని ఆయన అన్నారు.ఎవరికైతే సంస్కృతి సంప్రదాయాలపై వారి యొక్క మత గ్రంథాల పైన దేవుని పైన నమ్మకంతో వుంటున్నారో వారి సంక్షేమాన్ని కాంక్షించే మంచి మనసున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు.క్రైస్తవుల చర్చిల నిర్మాణానికి కూడా సమీకృతం చేసుకుంటూ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వారి నుండి కూడా సహాయ సహకారాలు అందుతున్నాయి అని ఆయన పేర్కొన్నారు.ఒక్కప్పుడు రాజు అనేవారు ప్రజల యొక్క మనసును అర్థం చేసుకొని పని చేయడమే, ఇప్పుడు ప్రతిదీతానే అర్థం చేసుకుంటూ ప్రజలకు కావలసిన అవసరాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మహారాజు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అని ఆయన తెలిపారు.గొప్ప సానుకూల దృక్పథంతో మన గురించి గొప్పగా ఆలోచించే ముఖ్యమంత్రి ని మీరు చేసే పార్థన సందర్భంలో ఆయనను కూడా ఆశీర్వదించాలని అన్నారు.ఈ రోజు మన రాష్ట్రాన్ని చూసి ఇతర రాష్ట్రాలు ఈర్ష్య పడుతున్నాయి అని ఆయన తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా మన ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు అని ఆయన అన్నారు.ప్రతిఒక్క కులస్తులకు ఆర్థికంగా అభివృద్ధి చేయాలని కేసీఆర్ కృషి చేస్తు,కులవృత్తులను ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహా,ఎంపీపీ మాధవరం సునీతాజనార్ధన్ రావు,ఆర్డీవో గోపిరాం,రైతు బంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,కేసాని లింగా రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దాస్రు నాయక్,మాధవరం జనార్దన్ రావు,నాగవరం ప్రభాకర్ రావు,బొడ్డుపల్లి కృష్ణ,చిత్రం ఏసోబు,అమృతం,తహశీల్దార్లు,పోస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏటీఎం చోరీకి యత్నం

వార్తా మిర్రర్ పెబ్బేరు....




పెబ్బేరు పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న ఇండియా ఏటీఎంలో మంగళవారం రాత్రి దొంగలు చోరీకి యత్నించారు. ఏటీఎం ముందు భాగంలో కొంత ధ్వంసం చేశారు. అది పగలకపోవడంతో అక్కడి నుంచి దొంగలు పారిపోయారు. ఏటీఎంను పాక్షికంగా ధ్వంసం చేశారు. డబ్బులు పెట్టే బాక్స్ భద్రంగానే ఉంది. బుధవారం ఏటీఎం మెయింటెనెన్స్ సిబ్బంది జంగం వెంకటేష్ గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.ఎస్ఐ రామస్వామి ఏటీఎం సెంటర్‌కు వెళ్లి పరిశీలించారు. ఈ మేరకు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రామస్వామి చెప్పారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం ఏర్పాటు చేసిన ఆర్డిఓ వినోద్ కుమార్.



వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 21.

మెట్ పల్లి పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో సబ్ కలెక్టర్ వినోద్ కుమార్ అయ్యప్ప స్వామి దీక్షపరులకు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అయ్యప్ప స్వామి నీ దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో వినోద్ కుమార్ సుజాత దంపతులకు స్వామివారి శేష వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కోట బుజ్జి గంగాధర్, గురుస్వాములు ప్రవీణ్ ,భరత్, లవ్ కుమార్ ,నారాయణ, శ్రీధర్, నరేష్ ,శ్రీనివాస్ ,అర్చకులు అశోక్ శర్మ, తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వాములకు అన్నదానం ఏర్పాటు చేసిన ఆర్డిఓ వినోద్ కుమార్.

వార్త మిర్రర్ ప్రతినిధి కోరుట్ల 21.

మెట్ పల్లి పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో సబ్ కలెక్టర్ వినోద్ కుమార్ అయ్యప్ప స్వామి దీక్షపరులకు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అయ్యప్ప స్వామి నీ దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డీవో వినోద్ కుమార్ సుజాత దంపతులకు స్వామివారి శేష వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కోట బుజ్జి గంగాధర్, గురుస్వాములు ప్రవీణ్ ,భరత్, లవ్ కుమార్ ,నారాయణ, శ్రీధర్, నరేష్ ,శ్రీనివాస్ ,అర్చకులు అశోక్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నకుమారుడ్ని ఆశీర్వదించిన ఆమనగల్ వైస్ ఎంపీపీ అనంతరెడ్డి



ఆమనగల్ వార్త మిర్రర్ న్యూస్ డిసెంబర్ 21

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని మంగలపల్లి గ్రామానికి చెందిన ఎరవోలు రామక్రిష్ణ కుమారుని పుట్టిన రోజు వేడుకలు మైసిగండి లోని ఎం ఆర్ జి ఫంక్షన్ హాల్ నందు జరిగింది , ఈ వేడుకలకు ఆ మండల వైస్ ఎంపీపీ జక్కు అనంత రెడ్డి ,మంగళపల్లి గ్రామ ఉప సర్పంచ్ కొప్పు సాయి కుమార్, తెరాస నాయకుడు తిప్పిరెడ్డి నారాయణ్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ మురళి.వార్డ్ నెంబర్ రామక్రిష్ణ, న్యాయవాది శేకర్,తెరాస నాయకులు గణేష్, వెంకటేశ్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు..

## సగర క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఈటెల రాజేందర్ కు ఆహ్వానం.



రాష్ట్ర సగర యువజన సంఘం
యాదాద్రి వార్త మిర్రర్

తెలంగాణ సగర యువజన సంఘం ఆధ్వర్యంలో అన్ని జిల్లాల నుండి యువ క్రీడాకారులతో మెగా సగర క్రికెట్ టోర్నమెంట్ రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని కీసర ఔటర్ రింగ్ రోడ్ దగ్గర గల మొంచెస్టర్ రెమోన్ క్రికెట్ గ్రౌండ్లో లో నిర్వహించనున్న టోర్నమెంట్ కి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ని ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించిన తెలంగాణ సాగర సంఘం నాయకులు గౌరక్క సత్యం రాష్ట్ర యువజన కోశాధికారి సందుపట్ల రామ్ సాగర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెద్ద ముద్దుల సతీష్ సగర మరియు రాష్ట్ర సగర సంఘ కుల పెద్దలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి... సబితా ఇంద్రారెడ్డి



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్...

మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దెబ్బడగూడ గ్రామంలో మరియు తండాలో 72 లక్షలతో నిర్మించే బిటి రోడ్డు సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ పల్లె ప్రగతితో గ్రామాల రూపురేఖలుమారిపోయాయన్నారు

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి నెల నిధులు ఇస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు గ్రామాల్లో రోడ్లు డ్రైనేజీ తాగునీరు వీధి దీపాలు లాంటి కనీస సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వం తీసుకున్న చర్యలతో నేడు మన పల్లెలు స్వచ్ఛ గ్రామాలుగా మారుతున్నాయన్నారు ఈ కార్యాక్రమాలలో జడ్పీ చైర్ పర్సన్ అనిత రెడ్డి జడ్పీటీసీ జంగారెడ్డి ఎంపీపీ జ్యోతి వైస్ ఎంపీపీ శామంత ప్రభాకర్ రెడ్డి మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి పార్టీ అధ్యక్షులు జయేందర్ సర్పంచ్లు ఎంపీటీసీలు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.



యాదాద్రి వార్త మిర్రర్:

కాట్రేవ్ గ్రామానికి చెందిన అడవియ్య అల్లుడు కడగంచి చందు కు నీట్ ఎగ్జాంలో ప్రతిమ మెడికల్ కాలేజీలో సీటు వచ్చినందున వారికి ఆర్థిక స్తోమత లేనందున వారి వివరాలు తెలుసుకొని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు నా చదువుకు సహకరించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు

## కెసిఆర్ న్యూట్రిషన్ పథకాన్ని తెలంగాణ మహిళలు అభినందిస్తున్నారు

తాజ్పూర్ ఉపసర్పంచి
ర్యాకల సంతోష
యాదాద్రి వార్త మిర్రర్:



తెలంగాణ రాష్ట్రంలో పేద మహిళల గురించి ఆలోచించి సీఎం కేసీఆర్ ఈ కిట్టు నీ రూపొందించారని వెల్లడించారు కెసిఆర్ సార్ తల్లి మనసుతో ఆలోచించి పౌష్టికాహారం కిట్టును ఇస్తున్నారని ర్యాకల సంతోష అన్నారు గర్భిణీలు రక్తహీనతతో బాధపడకూడదని కెసిఆర్ న్యూట్రిషన్ కిట్టు పంపిణీ చేస్తున్నారు అని గర్భిణీలకు పౌష్టికాహారం ఇవ్వాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అని చెప్పారు తల్లి బిడ్డ బాగుండాలని న్యూట్రిషన్ కిట్టు అందిస్తున్నారని చెప్పారు ఇందులో ప్రోటీన్ డైట్ ఉంటుందన్నారు ప్రతి కిట్టు విలువ 2000 రూపాయలు ఉంటుందని ప్రతి గర్భిణీ రెండుసార్లు న్యూట్రిషన్ కిట్టు అందిస్తారని తల్లి బిడ్డల క్షేమం కోసమే మన ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు పౌష్టికాహారకట్టితో తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు

## లంబాడా హక్కుల పోరాట సమితి గోడ పత్రికలు ఆవిష్కరణ

దేవరకొండ డిసెంబర్ 21 వార్త మిర్రర్



ఈ నెల 30 నాడు లంబాడి హక్కుల పోరాట సమితి గిరిజన విద్యార్థి సంఘం(జివిఎస్) ఆధ్వర్యంలో చలో ప్రగతి భవన్ కార్యక్రమం గోడ పత్రికలు లంబాడా హక్కుల పోరాటి సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాట్రావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో దేవరకొండలో ఆవిష్కరణ చేశారు. సద్గురు సేవలాల్ మహారాజ్ పుట్టిన రోజు ఫిబ్రవరి 15న సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించాలని కోరుతూ తండాలను ప్రత్యేకంగా రెవెన్యూ గ్రామపంచాయతీగా గుర్తించి ఒక్కొక్క గ్రామపంచాయతీకి ఐదు కోట్లు కేటాయించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కొర్ర కిషన్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ నాయక్,భిక్కులాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు....

## సగరుల మనోభావాలను దెబ్బతీస్తే ఊరుకోం ఖబర్దార్.




ఫిలిం ఛాంబర్ ఎదుట ధమాకా చిత్ర దర్శకుడు త్రినాధరావు. బండ్ల గణేష్ దిష్టిబొమ్మలు దగ్ధం.

యాదాద్రి వార్త మిర్రర్

ధమాకా చిత్ర దర్శకుడు త్రినాధరావు నిర్మాత బండ్ల గణేష్ ఉప్పర సామాజిక వర్గం పై అనుచిత వాక్యాలు చేసినందుకు సగర (ఉప్పరి)సంఘం మనోభావాలను దెబ్బతీస్తూ మాట్లాడిన మాటలకు వ్యతిరేకంగా హైదరాబాద్ ఫిలిం ఛాంబర్ వద్ద తెలంగాణ సగర ఉప్పర సామాజిక వర్గ నాయకులు ఆందోళన చేపట్టారు ధమాకా చిత్ర ప్రీ రిలీజ్ ఫంక్షన్ లో చిత్ర దర్శకుడు త్రినాధరావు తమ సామాజిక వర్గాన్ని కించపరిచే విధంగా మాట్లాడారని ఇలాంటి వారిని సహించబోమని తెలంగాణ సగర ఉప్పర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరిష శేఖర్ సాగర్ మండిపడ్డారు నటుడు నిర్మాత బండ్ల గణేష్ కూడా తమ మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు వీరి సినిమాలు ఆడకుండా ఆపేస్తామని తెలంగాణ సగర ఉప్పర సామాజిక వర్గం నాయకులు ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



## మైనార్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన



రంగారెడ్డి రూరల్... వార్త మిర్రర్...

కొత్తూర్ గేటు దగ్గర 10 లక్షలతో నిర్మించే మైనార్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి జడ్పీ చైర్ పర్సన్ అనిత రెడ్డి ఇతర ప్రజాప్రతినిధులు మైనార్టీ ప్రతినిధులతో కలిసి దర్గా దగ్గర చాదర్ సమర్పించారు.

## జాలా జిడయ్యా కుటుంబ సభ్యులను పరామర్శించిన సంకినేని వెంకటేశ్వరరావు.



చివ్వెంల మండలం తిమ్మాపురం గ్రామ బిజెపి కార్యకర్త

జాలా జిడయ్యా అనారోగ్యం కారణంగా ఇటీవల చనిపోవడంతో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేయడం జరిగింది.అనంతరం సంకినేని విలేకరులతో మాట్లాడుతూ కెసిఆర్ ముఖ్యమంత్రి కాకముందు మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఉన్న తెలంగాణ,కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక అప్పుల రాష్ట్రంగా తయారైంది.రాష్ట్రంలో పుట్టబోయే ప్రతి బిడ్డ పై లక్ష రూపాయలకు పైగా అప్పు ఉంది.కాలేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ,మిషన్ కాకతీయల పేరుతో లక్షల కోట్లు దోచుకొని,ఇప్పుడు రాష్ట్రంలో ఒకటవ తేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేకుండా చేశారు.రిజిస్ట్రేషన్ చార్జీలు, కరెంటు చార్జీలు, ఆర్టీసీ చార్జీలు తెలంగాణ ప్రభుత్వంలో విపరీతంగా పెరిగాయి.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి స్కీమ్ లో ఒక స్కాం ఉంది,కౌలు రైతులకు ఎందుకు రైతు బంధు ఇవ్వడం లేదు,దళితులందరికీ దళిత బంధు ఎందుకు ఇవ్వడం లేదు,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఏమైనాయి,కేజీ టు పీజీ ఉచిత విద్య ఏమైంది.ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలు కోటలు దాటుతాయి ఆచరణలో మాత్రం గడప కూడా దాటవు.



# దర్శకుడు త్రినాధరావు నక్కిన, బండ్ల గణేష్‌లపై సగర ఉప్పర సంఘం ఆగ్రహం

సగరుల మనోభావాలను దెబ్బ తీస్తే ఊరుకోం
త్రినాధ రావు, బండ్ల గణేష్ లు
బహిరంగ క్షమాపణలు చెప్పాలి
- తెలంగాణ సగర (ఉప్పర) సంఘం నాయకుడు రాసాల వెంకటేశ్ సాగర్

హైదరాబాద్ (వార్త మిర్రర్ ):
ధమాకా చిత్ర దర్శకుడు త్రినాథరావు నక్కిన, నటుడు-నిర్మాత బండ్ల గణేష్ చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ సగర (ఉప్పర) నాయకుడు రాసాల వెంకటేష్ సాగర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ మనోభావాలు దెబ్బతీసేవిధంగా కామెంట్లు చేశారంటూ ఆయన మండిపడ్డారు. ధమాకా చిత్ర ప్రీరిలీజ్ ఫంక్షన్‌లో ఆ చిత్ర దర్శకుడు త్రినాథరావు నక్కిన తమ సామాజిక వర్గాన్ని కించపరిచే విధంగా మాట్లాడారని, ఇలాంటి వారిని సహించబోమని ఆయన హెచ్చరించారు.

తెలంగాణ సగర (ఉప్పర) సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర మండిపడ్డారు. నటుడు-నిర్మాత బండ్ల గణేష్ కూడా తమ మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడుతున్నారని రాసాల వెంకటేష్ సాగర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి సినిమాలు ఆడకుండా ఆపేస్తామని అన్నారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ సగర (ఉప్పర) సామాజికవర్గం ఆధ్వర్యంల, ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు.



దర్శకుడు త్రినాథరావు నక్కిన, బండ్ల గణేష్‌లకు తక్షణమే బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు .

# గోపు రమణ రెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం




వార్తా మిర్రర్, మల్కాజ్గిరి

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ మేడ్చల్ మల్కాజ్గిరి సమావేశంలో గోపు రమణారెడ్డి మరియు జి ఎన్ ఆర్ హాస్పిటల్ అల్వాల్ డైరెక్టర్ మల్లేష్ గౌడ్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని తెలంగాణ ప్రెస్ అకాడమీ తొలి చైర్మన్ అల్లం నారాయణ ప్రారంభించారు. ఈ క్యాంపులో జర్నలిస్టులకు బీపీ, షుగర్ చెక్ అప్ చేసి ఫ్రీగా మందులు అందజేశారు. ఈ క్యాంపులో దాదాపు 110 మంది వైద్య పరీక్షలు చేసుకొని ఉచితంగా మందులు తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గోపు రమణారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి భారతీయ జన్ ఔషధీ కేంద్రాల గురించి తెలియజేస్తూ ఈ జన్ ఔషధీ కేంద్రాలలో 50 నుండి 90 శాతం అతి తక్కువ ధరలకే మందు లభిస్తాయని ప్రజలకు చాలా ఉపయోగకరమైన పథకమని ఇప్పటికే అందరికీ అందుబాటులోకి 24 కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు చేస్తున్నట్టుగా తెలిపారు. ఈ క్యాంపులలో ప్రాథమిక దశలో బీపీ షుగర్ చెక్ అప్ చేసుకుని భవిష్యత్తులో జబ్బులు రాకుండా జాగ్రత్తలు పడవచ్చు అని ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తున్నామని తెలియజేశారు. ఈ క్యాంపు ద్వారా చెక్ అప్ చేయించుకున్న జర్నలిస్టు అందరూ కూడా గోపు రమణారెడ్డి మరియు జీఎన్ఆర్ హాస్పిటల్ డైరెక్టర్ మల్లేష్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. అల్లం నారాయణ గోపు రమణారెడ్డి అలాగే జీఎన్ఆర్ హాస్పిటల్ టీంను చాలా మంచి పని చేశారని భవిష్యత్తులో ఇలాంటి ఎన్నో క్యాంపులు పెట్టాలని అభినందించారు.

# పంచ సూత్రాలు.. గెలుపు మార్గాలు!

%చేతిలోని రూపాయిని క్షణాల్లో వాడేసుకోవచ్చు. అదే రూపాయిని రెండు రూపాయలు చేయగలిగితే.. అందులోంచి ఓ రూపాయితో అప్పు తీర్చవచ్చు. దీనివల్ల భారం దిగుతుంది.మరో రూపాయిని మదుపు చేసుకోవచ్చు. అలా ఆర్థిక క్రమశిక్షణ అలవడుతుంది. కొండంత ధైర్యమూ వస్తుంది.కామారెడ్డి మండల సహకార సమాఖ్య క్రెడిట్ సొసైటీకి రూపాయిని పాపాయిలా పెంచడం ఎలాగో తెలుసు. కాబట్టే, జాతీయ స్థాయిలో అత్యుత్తమ సంఘంగా నిలిచింది.

చేతులు కలిస్తే చప్పట్లు. మనసులు కలిస్తే ముచ్చట్లు. లక్ష్యాలు కలిస్తే.. ప్రగతికి మెట్లు. కామారెడ్డి మండల సహకార సమాఖ్య క్రెడిట్ సొసైటీ విజయం వెనక కూడా సమష్టి స్వప్నాలే ఉన్నాయి. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కార్యక్రమం మొదలై మూడు దశాబ్దాలు అవుతున్న సందర్భంగా నాబార్డు, డీజీఆర్‌వీ జర్మనీ సహకారంతో ఏపీ మాస్, ఎనేబుల్ నెట్‌వర్క్ కలిసి జాతీయ, రాష్ట్ర స్థాయి ఉత్తమ మహిళా సంఘాలకు అవార్డులు అందించాయి. ఈ ఏడాది కాలంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచినందుకు కామారెడ్డి పట్టణంలోని కామారెడ్డి మండల సహకార సమాఖ్య క్రెడిట్ సొసైటీ జాతీయ స్థాయిలో ఉత్తమ సంఘంగా ఎంపికైంది. ఈ విజయం వెనుక పందొమ్మిది సంవత్సరాల కృషి ఉంది. 'పంచ సూత్రాల' రూపంలో అనుసరించిన పక్కా ప్రణాళిక ఉంది.

ఇదీ నేపథ్యం

కామారెడ్డి మండల సమాఖ్యను 2003, ఆగస్టు 7న ఏర్పాటుచేశారు. 2006, జనవరి 18న రిజిస్టరు చేశారు. దీని పరిధిలో 24 గ్రామ సంఘాలున్నాయి. 5,616 మంది సభ్యులున్నారు. ఈ మండల సమాఖ్యకు 2004-05లో ప్రభుత్వం నుంచి కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్(సీఐఎఫ్) రూపంలో రూ.88.72 లక్షలు వచ్చాయి. ప్రస్తుతం కార్పస్ ఫండ్ విలువ రూ.2 కోట్ల 36 లక్షల 46 వేలకు చేరింది. ఏటా సమాఖ్య రూ.15 లక్షల ఆదాయం కండ్లజూస్తున్నది. స్త్రీ నిధి కింద సభ్యులకు రూ.32 కోట్ల రుణాలు ఇచ్చారు. ఆ పెట్టుబడితో వ్యవసాయం, పశుపోషణ, కిరాణ.. తదితర వ్యాపారాలు విజయవంతంగా నడుస్తున్నాయి.

**సామాజిక సేవ..**

పేద మహిళలను గుర్తించి 60 మందికి 'గుప్పెడు బియ్యం' అందించారు సమాఖ్య సభ్యులు. 'విద్యానిధి'లో భాగంగా పేద పిల్లలను గుర్తించి యూనిఫారాలు, బస్‌పాస్‌లు, పుస్తకాలు ఇప్పిస్తున్నారు. మండలంలోని దివ్యాంగులకు ఉపకరణాలు అందిస్తున్నారు. దాదాపు 5,616 మంది సభ్యులకూ బీమా ధీమా ఉంది. ఇంటింటికీ మరుగుదొడ్డి నిర్మించుకునేలా అవగాహన కల్పించారు. కొవిడ్ సమయంలో 20వేల మాస్కులు కుట్టించి అందించారు. వంద మంది యువతీయువకులకు శిక్షణ ఇప్పించి ఉపాధి మార్గం చూపారు. బడి వయసు పిల్లలను బళ్లలో చేర్పించారు. ఆ పనితీరుకు గుర్తింపుగా ఎన్నో పురస్కారాలు



అందుకున్నారు. కామారెడ్డి మండల సమాఖ్య అధ్యక్షురాలు రాజమణి జర్మనీ సందర్శించి వచ్చారు. 'నేను అధ్యక్షురాలిగా ఉన్న సమయంలో జర్మనీ వెళ్లి, అక్కడి సొసైటీల పనితీరు పరిశీలించి వచ్చాను. ఆ అనుభవం మాకెంతో ఉపయోగపడింది' అంటారామె. ఓ ఐదు సూత్రాలు సమాఖ్యను గెలుపు బాటలో నడిపించాయి, రాజ్యాంగమై మార్గనిర్దేశం చేశాయి. ఏకాభిప్రాయానికి మార్గం సుగమం చేశాయి..

క్రమశిక్షణతోనే విజయం

మహిళా సంఘాల సభ్యులలో ఆర్థిక క్రమశిక్షణ పెంపొందిస్తున్నాం. దీనివల్ల భవిష్యత్తుకు భరోసా లభిస్తుంది. రుణాలు తీసుకోవడం, తిరిగి చెల్లించడం, రికార్డుల నిర్వహణ, ప్రతి సమావేశానికి విధిగా హాజరు కావడం, లెక్కలు సరి చూసుకోవడం.. ప్రతి ఒక్కరి బాధ్యతగా భావిస్తాం.

%--% రేవతి,కోశాధికారి , కామారెడ్డి మండల సమాఖ్య

**1. వరుస సమావేశాలు**

ఎంత పని ఒత్తిడి ఉన్నా సరే, గ్రామంలో నెలకు రెండుసార్లు నిర్వహించే సంఘ సమావేశానికి సభ్యులంతా క్రమం తప్పక హాజరవుతారు. అధికారులు చెప్పే విషయాలపై అవగాహన పెంచుకుంటారు. తద్వారా పారదర్శకతకు పెద్ద పీటపడుతుంది. రిజిస్టర్‌లో నమోదైన నెలవారీ పొదుపులు, వడ్డీ వాయిదాల వివరాలను సభ్యులు ప్రత్యక్షంగా చూస్తారు.

2. పొదుపు

పొదుపు సొమ్ము ఠంచనుగా సంఘానికి చెల్లిస్తారు. దీనివల్ల వాయిదాలు క్రమ పద్ధతిలో ఉంటాయి. చెల్లిస్తున్న డబ్బు విలువ, వడ్డీ లెక్కలను సమావేశంలో చదువుతున్నప్పుడు శ్రద్ధగా వింటారు.

3. అప్పుల లెక్కలు

అప్పుల నిర్వహణ పుస్తకాన్ని సభ్యులంతా పరిశీలిస్తారు. ఏ సభ్యురాలికి ఎంత అప్పు ఇచ్చాం? తిరిగి ఎప్పుడు చెల్లించారు?.. తదితర వివరాలను పుస్తకంలో నమోదు చేశారా, లేదా? అన్నది సరిచూసుకుంటారు. అవసరమైతే, ఆ గణాంకాలను ఒకటికి రెండుసార్లు చదివి వినిపించాలని సిబ్బందిని కోరతారు.

**4. తిరిగి చెల్లింపు**

స్త్రీనిధి, బ్యాంకు, సంఘం.. ఎక్కడ రుణాలు తీసుకున్నవారైనా వాయిదాల చెల్లింపులో అప్రమత్తంగా ఉంటారు. ఆఫీసులో స్వయంగా చెల్లిస్తే మోసాల బారినపడే ఆస్కారం ఉండదు. సంఘ సహాయకురాలికి చెల్లిస్తే కనుక, వెంటనే రసీదు తీసుకుంటారు. దీనివల్ల అవకతవకలకు ఆస్కారం ఉండదు.

**5. పుస్తకాల నిర్వహణ**

గ్రామ సంఘం కార్యకలాపాలకు ప్రత్యేకించి ఓ పుస్తకం నిర్వహిస్తారు. అందులో సంఘం నిధి, సభ్యులు తీసుకున్న రుణం, నెలనెలా సమావేశానికి హాజరైన సభ్యుల పేర్లు, సంతకాలు ఉంటాయి. వాటిని కమ్యూనిటీ కోఆర్డినేటర్ (సీసీ) పరిశీలించి ధ్రువీకరించాలి

# త్వరలో స్వామీజీలకు నోటీసులు!

**రామచంద్రభారతి, సింహయాజిని విచారించనున్న ఈడీ**
**సిట్ నుంచి వివరాలు సేకరించే చాన్స్**
**మనీలాండరింగ్ కోణంలో ఈడీ విచారణ!**
**దీక్ష విరమించిన రోహిత్‌రెడ్డి**
**ప్రగతిభవన్‌లో కేసీఆర్‌తో మళ్లీ భేటీ**



**హైదరాబాద్,** ఎమ్మెల్యేల కొనుగోలు కుట్ర కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ప్రవేశంతో కొత్త మలుపులు తిరుగుతోంది. సాధారణంగా పెద్ద మొత్తంలో నిధులు దారిమళ్లిన సమయంలో మనీలాండరింగ్ కోణంలో ఈడీ విచారణ చేపడుతుంది. కానీ, ఇక్కడ ఎలాంటి డబ్బులూ చేతులు మారలేదు. నిందితులు ముగ్గురూ కోట్ల రూపాయల బేరసారాలు మాత్రమే జరిపారని ఇప్పటి వరకు ఫిర్యాదుదారు, పోలీసులు చెబుతూ వచ్చారు. అయినా ఈడీ విచారణ జరుపుతోందంటే డబ్బులకు సంబంధించి కొత్త విషయం తెరపైకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. నిధుల దారిమళ్లింపు లేకుండా ఈడీ విచారణ జరపడం తెలుగు రాష్ట్రాల్లో ఇదే తొలిసారి అని నిపుణులు చెబుతున్నారు. ఇక ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న రామచంద్రభారతి అలియాస్ సతీశ్ శర్మతోపాటు సింహయాజికి ఈడీ నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిసింది. ఈ కేసులో అరెస్టయిన ముగ్గురు నిందితుల్లో ఇద్దరు బెయిలుపై విడుదలవగా నందు ఇతర కేసుల్లోఇంకా జైల్లోనే ఉన్నాడు. డబ్బుల కోణంలో విచారణ జరుపుతున్న ఈడీ ఇప్పటికే రెండు రోజులపాటు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిని ప్రశ్నించింది. మొదటి రోజు బయోడేటా వివరాలు సేకరించిన అధికారులు.. రెండో రోజు అనూహ్యంగా ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో విచారిస్తున్నామని చెప్పింది. సుమారు 8 గంటల పాటు అనేక అంశాలపై వివరాలు సేకరించారు. ప్రధానంగా ముగ్గురు నిందితులతో పరిచయాలు, ఈ విషయం ఇంకెవరితో పంచుకున్నారు? నగదు వ్యవహారానికి సంబంధించిన ప్రశ్నలే ఎక్కువ సంఖ్యలో ఉన్నట్లు తెలిసింది. ఒక్కసారిగా ఎమ్మెల్యేల కొనుగోలుకు సంబంధించి పదుల సంఖ్యలో ప్రశ్నలు సంధించడంతో ఏం చెప్పాలో, ఏం చెప్పకూడదో తెలియక రోహిత్‌రెడ్డి ఇబ్బంది పడినట్లు సమాచారం. కొన్ని సందర్భాల్లో ఈడీ అధికారులు ఒకే అంశానికి సంబంధించి వేర్వేరు పద్ధతుల్లో ప్రశ్నలు అడిగి వివరాలు రాబట్టినట్లు తెలిసింది. ఈ కేసుకు సంబంధించి ఎమ్మెల్యే చెప్పిన వివరాలతోపాటు కేసులోని నిందితులను ప్రశ్నించడం ద్వారా మరింత సమాచారం రాబట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

**164 స్టేట్‌మెంట్‌తో సమానం..**

ఈడీకి చట్టప్రకారం ప్రత్యేక అధికారాలు ఉన్నాయి. ఇతర దర్యాప్తు సంస్థల ముందు నిందితులు తెలియదు, కాదు, లేదు, గుర్తు లేదు.. అని పొడిపొడి సమాధానాలు చెప్పినా చెల్లుతుంది. కానీ, ఈడీ ముందు అలాంటి సమాధానాలకు ఆస్కారం లేదు. వారడిగిన ప్రశ్నలకు కచ్చితమైన సమాధానాలు ఇచ్చి తీరాల్సిందే. ఎవరైనా ఈడీ అధికారుల ముందు ఇచ్చే వాంగ్మూలం చట్ట ప్రకారం కోర్టులో న్యాయమూర్తి ఎదుట ఇచ్చే 164 స్టేట్‌మెంట్‌తో సమానమైనదిగా చెల్లుబాటు అవుతుంది. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో రోహిత్‌రెడ్డి ఈ నెల 13న రంగారెడ్డి కోర్టులో 164 స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇప్పుడు ఈడీ అధికారులు ఈ కేసులో ఎమ్మెల్యే స్టేట్‌మెంట్ రికార్డు చేస్తున్నారు. కేసులో నిందితులుగా ఉన్న రామచంద్ర భారతి, సింహయాజికి నోటీసులు జారీ చేసి వారి స్టేట్‌మెంట్‌నూ రికార్డు చేయనున్నారు. మరోవైపు ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో సిట్ లోతుగా విచారణ జరిపింది. అనేక ఆధారాలు సేకరించింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం మనీలాండరింగ్ కోణంలో విచారణ జరుపుతున్న ఈడీ.. ఈ కేసులో సిట్ సేకరించిన అంశాల్లో నగదుకు సంబంధించి ఆధారాలపై వివరాలు సేకరించనున్నట్లు తెలిసింది.

**మాణిక్‌చంద్ డైరెక్టర్‌కు ఈడీ నోటీసులు**
**నందుతో రూ.కోట్లలో డీల్సే కారణం?**

మాణిక్‌చంద్ గుట్కా సంస్థ డైరెక్టర్ అభిషేక్‌కు ఈడీ నోటీసులు జారీ చేసింది. గురువారం ఉదయం 11 గంటలకు బషీర్‌బాగ్‌లోని తమ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఈడీ హైదరాబాద్ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ సుమిత్ గోయల్ నోటీసులో పేర్కొన్నారు. విచారణకు హాజరయ్యే సమయంలో పాన్, ఆధార్ కార్డులు, పాస్‌పోర్టు, 2015 నుంచి ఉన్న సంస్థలకు సంబంధించిన పూర్తి వివరాలు, అభిషేక్ వ్యక్తిగత, కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాలు, 2015 నుంచి ఇప్పటి వరకు ఉన్న స్థిర, చర ఆస్తులకు సంబంధించిన పత్రాలు వెంట తీసుకురావాలని సూచించారు. అభిషేక్ కొద్ది రోజుల క్రితమే బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ఏ-2గా ఉన్న నందకుమార్‌పై ఫిర్యాదు చేశారు. నందు వల్ల తాను కోట్ల రూపాయలు నష్టపోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వ్యాపారంలో పెట్టుబడి పెడితే 50% వాటా ఇస్తానని నమ్మించడంతో డబ్ల్యూ3 హాస్పిటాలిటీ సర్వీసెసలో రూ.కోటి పెట్టుబడి పెట్టానని తెలిపారు. నందుకు రూ.40 లక్షలు చెల్లించినట్లు ఫిర్యాదులో వివరించారు. నందు సూచన మేరకు అతని స్నేహితుడికి రూ.60 లక్షల వరకు బదిలీ చేశానన్నారు. ఇదంత 2019లో జరిగిందని ఫిర్యాదులో వివరించారు. ఇక 2020లో రూ.1.19 కోట్ల విలువైన కారును రూ.95 లక్షలకు ఇప్పిస్తానని నమ్మించి పెద్దమొత్తంలో నగదు తీసుకున్నాడని కూడా ఫిర్యాదులో తెలిపారు. నందు వల్ల తాము పెద్ద మొత్తంలో నష్టపోవాల్సి వచ్చిందన్నారు. 2019, 2020 మధ్య కాలంలో నందకుమార్‌తో కోట్ల రూపాయల డీల్స్ జరిపిన కారణంతోనే ఇప్పుడు ఈడీ అభిషేక్‌కు నోటీసులు జారీ చేసింది. పెద్ద మొత్తంలో నగదు బదిలీ వెనక మనీలాండరింగ్ జరిగిందా అనేది తేలాల్సి ఉంది.

**మళ్లీ ప్రగతిభవన్‌కు రోహిత్‌రెడ్డి..**

ఈడీ నోటీసులు అందుకున్న తర్వాత రోహిత్‌రెడ్డి ఎప్పటికప్పుడు ప్రగతి భవన్‌తో టచ్‌లో ఉంటున్నారు. సీఎం కేసీఆర్‌తో సుదీర్ఘ భేటీలతో పాటు న్యాయ నిపుణుల సూచన మేరకు విచారణకు వెళ్తున్నారు. రోహిత్‌రెడ్డి బుధవారం కూడా రాత్రి 7.30 గంటల వరకూ ప్రగతి భవన్‌లోనే ఉన్నారు. సోమవారం మళ్లీ ఈడీ విచారణకు హాజరవ్వాల్సి ఉన్నందున దానిపైనా చర్చించినట్లు తెలిసింది.

**దీక్ష విరమణ..**

రోహిత్‌రెడ్డి అయ్యప్ప స్వామి దీక్ష విరమించారు. ఈడీ విచారణ సమయంలో దీక్షలో ఉన్నందున విచారణకు హాజరయ్యేందుకు గడువు కోరిన ఎమ్మెల్యే బుధవారం దీక్ష విరమించారు. సీఎం కేసీఆర్‌ను కలిసేందుకు వెళ్లడానికి కొంత సమయం ముందే అయ్యప్ప దీక్ష విరమించారు. బంధువు మృతి కారణంగానే అర్ధంతరంగా దీక్ష విరమించాల్సి వచ్చిందని తెలిపారు.

# భవిష్యత్ ఆర్థిక సంక్షోభం 'క్రిప్టో'ల వల్లే!

%ముంబై: బిట్‌కాయిన్ వంటి ప్రైవేట్ క్రిప్టో కరెన్సీలను నిషేధించాలని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గవర్నర్ శక్తికాంత దాస్ మరోసారి నొక్కిచెప్పారు. ఊహాజనిత పెట్టుబడి సాధనాలైన 'క్రిప్టో'ల వృద్ధికి అనుమతిస్తే, భవిష్యత్‌లో ఆర్థిక సంక్షోభానికి అవే కారణం కావచ్చని ఆయన హెచ్చరించారు. బిజినెస్ స్టాండర్డ్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన బీఎఫ్ఎసఐ సదస్సులో పాల్గొన్న సందర్భంగా దాస్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆర్‌బీఐ చాలా కాలంగా క్రిప్టోలు.. వాటిలో పెట్టుబడులు, లావాదేవీలను గట్టిగా వ్యతిరేకిస్తోంది. వాటిని నిషేధించేందుకు సుప్రీంకోర్టు వరకూ వెళ్లింది. "స్థూల ఆర్థిక, ఆర్థిక స్థిరత్వ కోణంలో చూస్తే, క్రిప్టోకరెన్సీల నుంచి ముప్పు పొంచి ఉంది. ఆర్‌బీఐ చాలాకాలంగా ఇదే విషయాన్ని చెబుతూవస్తోంది. అమెరికా చరిత్రలో అతిపెద్ద ఆర్థిక మోసంగా అభివర్ణిస్తున్న క్రిప్టోకరెన్సీ ఎక్స్ఛేంజ్ 'ఎఫ్‌టీఎక్స్' పతనం సహా గత ఏడాది కాలంగా చోటు చేసుకున్న పరిణామాలు వాటితో పొంచి ఉన్న ముప్పును తేటతెల్లం చేశాయి. వీటన్నింటి తర్వాత కూడా క్రిప్టోలపై మా వైఖరి గురించి మరింతగా చెప్పాల్సిన అవసరం లేదనుకుంటా" అని అన్నారు.

"గత కొద్దికాలంలోనే క్రిప్టోకరెన్సీల మార్కెట్ విలువ 19,000 కోట్ల డాలర్ల నుంచి 14,000 కోట్ల డాలర్లకు క్షీణించింది. అలాగే, క్రిప్టోల మార్కెట్ ధరకు అంతర్లీనంగా ఎలాంటి విలువలేదు. పూర్తిగా ఊహాజనిత సాధనాలవి. వాటిని నిషేధించాలన్న అభిప్రాయానికి ఇప్పటికీ కట్టుబడి ఉన్నా. ఒకవేళ వాటిని నియంత్రణ పరిధిలోకి తీసుకురావడం ద్వారా వాటి వృద్ధికి అనుమతిస్తే, తదుపరి ఆర్థిక సంక్షోభం క్రిప్టోల నుండే వస్తుంది. నా మాటలు గుర్తుపెట్టుకోండ"ని ఆర్‌బీఐ గవర్నర్ అన్నారు. క్రిప్టోలపై ఒక్కో దేశం వైఖరి ఒక్కోలా ఉందని, ఆర్‌బీఐ మాత్రం వాటిని పూర్తిగా నిషేధించాలన్న వైఖరికి కట్టుబడి ఉండనుందన్నారు. వ్యవస్థను



కుప్పకూల్చడం, సెంట్రల్ బ్యాంక్‌ల అధికారిక కరెన్సీలు, నియంత్రిత ఆర్థిక వ్యవస్థలపై నమ్మకం లేకుండా చేయడమే క్రిప్టోల సృష్టి ఉద్దేశమని దాస్ పేర్కొన్నారు. క్రిప్టో సృష్టికర్తలు ప్రస్తుత వ్యవస్థలను దాటవేసి, వాటిని ఓడించాలనుకుంటున్నారని, వాటివల్ల ప్రజలకు చేకూరిన ప్రయోజనాలపై విశ్వసనీయ వాదన విన్పించగలిగేవారు తనకింకా తారసపడలేదన్నారు.

**సమన్వయంతోనే ధరలపై పోరాటం**

కేంద్ర ప్రభుత్వం, ఆర్‌బీఐ ఎంతో సమన్వయంతో ధరలపై పోరాటం చేస్తున్నాయని దాస్ అన్నారు. ఆర్‌బీఐ లాగే, ధరల కట్టడికి కేంద్రం కూడా పట్టుదలతో ప్రయత్నిస్తోందన్నారు. వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) లేదా రిటైల్ ద్రవ్యోల్బణం 6 శాతానికి మించకుండా కట్టడి చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆర్‌బీఐకి లక్ష్యాన్ని నిర్దేశించింది. కానీ, ఈ ఏడాదిలో అక్టోబరు వరకు వరుసగా పది నెలలపాటు సూచీ 6 శాతం ఎగువనే నమోదవుతూ వచ్చింది. దాంతో ఆర్‌బీఐ.. ధరల నియంత్రణలో వైఫల్యానికి కారణాలను వివరిస్తూ ఈ మధ్యనే కేంద్రానికి నివేదిక సమర్పించింది.

**ఎన్నికలను పరిగణనలోకి తీసుకోం..**

ద్రవ్యపరపతి విధాన నిర్ణయాల్లో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను పరిగణనలోకి తీసుకోవడం జరగదని ఆర్‌బీఐ గవర్నర్ స్పష్టం చేశారు. "వచ్చే పరపతి సమీక్షలో ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) ఏం నిర్ణయం తీసుకుంటదనే విషయంపై నేను వ్యాఖ్యానించలేను. కానీ, 2024 లోక్ సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ద్రవ్యపరపతి విధాన నిర్ణయాలుండవని మాత్రం స్పష్టం చేయదలుచుకున్నాను. ధరల పర్యవేక్షణ, నియంత్రణే ద్రవ్యపరపతి విధాన ప్రధాన ఉద్దేశమని దాస్ పేర్కొన్నారు.

**పటిష్ఠంగానే ఆర్థిక కార్యకలాపాలు**

దేశంలో ఆర్థిక కార్యకలాపాలు బలంగా కొనసాగుతున్నాయన్న దాస్.. అంతర్జాతీయ ప్రతికూల పరిణామాలు మాత్రం మన ఆర్థిక వ్యవస్థపై కొంత మేర ప్రభావం చూపవచ్చన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో ఆర్థిక మాంద్యం భయాలు పెరిగాయని, ప్రపంచంలోని పలు దేశాల్లో వృద్ధి మందగమనం స్పష్టంగా కన్పిస్తోందన్నారు. ఈ కోణంలో భారత్‌కు సవాళ్లు పొంచి ఉన్నాయన్నారు. ఈ నెల తొలినాళ్లలో నిర్వహించిన పరపతి సమీక్షలో భాగంగా ఆర్‌బీఐ ఈ ఆర్థిక సంవత్సరం (2022-23) వృద్ధి అంచనాను 7 శాతం నుంచి 6.8 శాతానికి తగ్గించింది.

**మెస్సీ కూడా చరిత్రలో పట్టభద్రుడా?**

చరిత్ర అభ్యసించిన వ్యక్తి ఆర్‌బీఐ పగ్గాలు చేపట్టడమేమిటని తనను ఎత్తిపొడిచిన వారిని ఉద్దేశించి శక్తికాంత దాస్ తనదైన శైలిలో సమాధానమిచ్చారు. వివరాల్లోకి వెళ్తే.. సదస్సులో దాస్‌ను ఇంటర్వ్యూ చేసిన వ్యక్తి తన పరిస్థితి ప్రపంచకప్ ఫుట్‌బాల్ గేమ్‌లో అర్జెంటీనా క్రీడాకారుడు లియోనెల్ మెస్సీని ఎదుర్కొంటున్నట్లుగా ఉందన్నారు. అందుకు బదులిస్తూ దాస్ తన చతురతను ప్రదర్శించారు. "మీరేమీ అనుకోకపోతే, మెస్సీ కూడా చరిత్రలో పట్టభద్రుడా..? తరుచుగా కాదు కానీ, నేను చరిత్ర చదువుకున్నాని కొన్నిసార్లు గుర్తు చేస్తుంటార"ని అన్నారు. ఐఏఎస్ అధికారి అయిన శక్తికాంత దాస్.. ఢిల్లీ యూనివర్సిటీలోని సెయింట్ స్టీఫెన్ కాలేజీ నుంచి చరిత్రలో మాస్టర్ డిగ్రీ పూర్తి చేశారు. ప్రభుత్వంతో విబేధాల కారణంగా 2018 డిసెంబరులో ఉర్జిత్ పటేల్ ఆర్‌బీఐ గవర్నర్ పదవికి ఉన్న ఫళంగా రాజీనామా చేయడంతో ఆయన స్థానంలో దాస్ పగ్గాలు చేపట్టారు. అంతక్రితం ఆయనకు కేంద్ర ఆర్థిక శాఖలోని ఆర్థిక వ్యవహారాల విభాగ కార్యదర్శిగా, జీ-20 షెర్పాగా పనిచేసిన అనుభవం ఉంది.

**రెపో పెంపునకే దాస్ మొగ్గు**

ఈ నెలలో నిర్వహించిన ద్రవ్యపరపతి సమీక్ష మినిట్స్‌ను ఆర్‌బీఐ బుధవారం విడుదల చేసింది. ఈ మినిట్స్ ప్రకారం.. రెపో రేటును మరింత పెంచేందుకే ఆర్‌బీఐ గవర్నర్ మొగ్గు చూపారు. ధరలపై పోరు ఇంకా ముగియనందున, ఇప్పుడే వడ్డీ రేట్ల పెంపునకు విశ్రాంతి ప్రకటిస్తే, భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చే విధాన తప్పిదం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నెల సమీక్షలో ఆర్‌బీఐ రెపో రేటును మరో 0.35 శాతం పెంచి 6.25 శాతానికి చేర్చిన సంగతి తెలిసిందే. ధరల నియంత్రణ చర్యల్లో భాగంగా ఆర్‌బీఐ ఈ ఏడాది మే నుంచి రెపో రేటును 2.25 శాతం పెంచింది. దాస్ అధ్యక్షతన సమావేశమైన ఆరుగురు సభ్యుల మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ)లో ఈ సారి రెపోను 0.35% పెంచేందుకు ఐదుగురు అనుకూలంగా ఓటేయగా.. ప్రభుత్వ నియమిత సభ్యుడు జయంత్ వర్మ మాత్రం వ్యతిరేకంగా ఓటేశారు.

# భారత్‌లో కరోనా బీఎఫ్.7

**గుజరాత్‌లో ఇద్దరు, ఒడిసాలో ఒకరిలో గుర్తింపు**
**అక్టోబరులోనే కనుగొన్న 'బయోటెక్నాలజీ రీసెర్చ్'**
**ఈ వేరియంట్ వ్యాప్తి వేగం.. జ్వరం, జలుబు**
**చైనాలో ఉధృతికి బీఎఫ్.7 వేరియంటే కారణం**
**భారత్‌లో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**
**మనకు 'హైబ్రిడ్ ఇమ్యూనిటీ' ఉంది: నిపుణులు**
**విమానాశ్రయాల్లో మళ్లీ ర్యాండమ్ పరీక్షలు**
**బీఎఫ్.7 వార్తలతో స్టాక్ మార్కెట్ పతనం**
**జోడో యాత్ర ఆపండి.. రాహుల్‌కు కేంద్రం లేఖ**

**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** చైనా సహా.. పలు ప్రపంచ దేశాలను వణికిస్తున్న కరోనా బీఎఫ్.7 వేరియంట్ భారత్‌లోనూ వెలుగులోకి వచ్చింది.
ఒమిక్రాన్(బీఎఫ.5)కు సబ్-వేరియంట్ అయిన బీఎఫ్.7 అత్యంత వేగంగా వ్యాపిస్తుంది. ఇప్పటి వరకు భారత్‌లో మూడు బీఎఫ్.7 కేసులు వెలుగు చూడగా.. బాధితులు హోంఐసోలేషన్‌లోనే కోలుకున్నట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇమ్యూనిటీ తక్కువగా ఉండే చైనీయుల విషయంలో ఇది కొంత ప్రమాదకారిగానే కనిపించినా.. 'హైబ్రీడ్ ఇమ్యూనిటీ' ఉన్న భారతీయులకు ఈ వేరియంట్ ఏమంత పెద్ద ముప్పు కాదని నిపుణులు చెబుతున్నారు. అయితే.. బుధవారం బీఎఫ్.7 వార్తల ప్రభావం స్టాక్‌మార్కెట్‌పై తీవ్రంగా పడింది. సెన్సెక్స్ 635 పాయింట్లు, నిఫ్టీ 186 పాయింట్లు పడిపోయాయి.

**చైనాలో వెలుగు చూసిన వెంటనే..**

చైనాలోని బీజింగ్‌లో అక్టోబరు నెలలో బీఎఫ్.7 వేరియంట్ వెలుగులోకి వచ్చింది. ఆ తర్వాత కొద్ది రోజులకే గుజరాత్‌లోని ఓ వ్యక్తిలో ఈ వేరియంట్ ఉన్నట్లు 'బయోటెక్నాలజీ రీసెర్చ్ సెంటర్' గుర్తించింది. గుజరాత్‌లోనే మరో వ్యక్తికి, ఒడిసాలో ఇంకో వ్యక్తికి బీఎఫ్.7 సోకినట్లు తేలినా.. ఆ ముగ్గురూ



హోంఐసోలేషన్‌లోనే కోలుకున్నట్లు అధికారులు తెలిపారు. "రెండు నెలల క్రితమే కొత్త వేరియంట్ వెలుగుచూసినా.. కేసుల పెరుగుదలపై ప్రభావం చూపలేదు. ఇదంత ప్రమాదకారి కాదు. కానీ, జాగ్రత్తగా ఉండడం మంచిది" అని ఎయిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రణ్‌దీప్ గులేరియా అన్నారు. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ కూడా బీఎఫ్.7 భారత్‌లో వెలుగు చూసినా.. కేసుల పెరుగుదల లేదని వివరించారు. ప్రపంచ నిపుణులు కూడా ఒమిక్రాన్ సోకిన వారికి అంతకు మునుపటి వేరియంట్లు ఆల్ఫా, బీటాలను తట్టుకునే రోగనిధోక శక్తి ఉంటుందని ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఒమిక్రాన్ సబ్-వేరియంట్ అయిన బీఎఫ.7తో ఆందోళన అవసరం లేదని పేర్కొన్నారు. చైనాలో పౌరులను చాలాకాలం లాక్‌డౌన్లలో పెట్టారని, ఒక్కసారిగా అన్‌లాక్ అవ్వడంతో వైరసకు త్వరగా ఎక్స్‌పోజ్ అవుతున్నారని, అక్కడి వ్యాక్సిన్లు అంత సమర్థవంతమైనవి కాదనే వాదనలు ఉన్నాయని గుర్తుచేస్తున్నారు. అందుకే చైనాలో బీఎఫ్.7 వేగంగా విస్తరిస్తున్నా.. మన దగ్గర దాని ప్రభావం అంతగా లేదని చెబుతున్నారు. కాగా.. దేశంలో కేసుల సంఖ్యలో పెద్దగా పెరుగుదల లేదని, బుధవారం ఉదయం(గడిచిన 24 గంటల్లో) 129 కేసులు నమోదైనట్లు అధికారులు తెలిపారు.

**బీఎఫ్.7 లక్షణాలేంటి?**

ఒమిక్రాన్ సబ్-వేరియంటే బీఎఫ్.7. ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) ప్రకారం ఇది అత్యంత వేగంగా వ్యాపిస్తుంది. ఈ వేరియంట్ ఆర్వో(ఆర్ నాట్) 10 నుంచి 18.6గా ఉంది. అంటే.. ఒకరికి ఈ వేరియంట్ సోకితే.. వారి నుంచి కనిష్ఠం సగటు 10 నుంచి గరిష్ఠం సగటు 18.6 మందికి వ్యాప్తిచెందుతుంది. ఒమిక్రాన్ వేరియంట్ కంటే ఇది వేగంగా వ్యాపిస్తుంది. ఈ వేరియంట్ సోకిన వారిలో జ్వరం, దగ్గు, గొంతు గరగర, జలుబు, నీరసం, విపరీతంగా ఒళ్లు నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అతి కొద్ది కేసుల్లో వాంతులు, డయేరియా వంటి పొట్ట సంబంధ వ్యాధులు బయటపడవచ్చన్నారు.

మాస్కులు ధరించండి

చైనా, అర్జెంటీనా, అమెరికా, సూడాన్, కాంగో, జపాన్‌తోపాటు.. పలు ఐరోపా దేశాల్లో కొవిడ్ కేసులు పెరుగుతుండడం.. బీఎఫ్.7 వేరియంట్ నేపథ్యంలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ బుధవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పౌరులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రద్దీ ప్రదేశాల్లో మాస్కులు ధరించాలని కోరారు. ప్రతి వారం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు.

**జోడో యాత్రను ఆపండి**

దేశంలో మళ్లీ కొవిడ్ మహమ్మారి విజృంభిస్తోందని.. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రను నిలిపివేయాలని కేంద్ర ఆరోగ్య మంత్రి మన్‌సుఖ్ మాండవీయ కోరారు. ఈ మేరకు బుధవారం ఆయనకు, రాజస్థాన్ సీఎం అశోక్ గహ్లోత్‌కు లేఖ రాశారు. కొవిడ్ నిబంధనలను పాటించాలని, టీకా వేసుకున్నవారే యాత్రకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా నిబంధనలు పాటించలేకపోతే యాత్రను సస్పెండ్ చేయాలన్నారు.

**విమానాశ్రయాల్లో హైఅలర్ట్**

: బీఎఫ్.7 వేరియంట్ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం విమానాశ్రయాల్లో మళ్లీ ఆంక్షలకు సిద్ధమైంది. వివిధ దేశాల నుంచి భారత్‌కు వచ్చే ప్రయాణికులకు ర్యాండమ్‌గా కొవిడ్ పరీక్షలు నిర్వహించాలంటూ కేంద్ర ప్రభుత్వం విమానాశ్రయ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో అన్ని అంతర్జాతీయ విమానాశ్రయాల్లో మెడికల్ హైఅలర్ట్ ప్రకటించారు. శంషాబాద్ విమానాశ్రయంలో కొవిడ్ స్క్రీనింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. అంతర్జాతీయ ప్రయాణికులు కొవిడ్ పాజిటివ్‌గా తేలితే.. క్వారంటైన్‌కు పంపుతామని, వారి నమూనాలను జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం సీసీఎంబీకి పంపుతామని వివరించారు. భౌతిక దూరం, మాస్కుల నిబంధనను అమలు చేస్తామన్నారు.

## అప్సా అధ్యక్షుడిగా మళ్లీ వెంకట్రామిరెడ్డి

అమరావతి, ఆంధ్రప్రదేశ్ సచివాలయ సంఘం(అప్సా) అధ్యక్ష పదవిని వెంకట్రామిరెడ్డి నిలబెట్టుకున్నారు. బుధవారం అమరావతి సచివాలయంలో అప్సా ఎన్నిక జరిగింది. సచివాలయం, అసెంబ్లీ, రాజ్ భవన్‌లోని మొత్తం 1225 మంది ఉద్యోగులకు ఓటు హక్కు ఉండగా, 1162 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓట్ల లెక్కింపు అర్ధరాత్రి 12 గంటల వరకు కొనసాగింది. అనంతరం ఫలితాలను వెల్లడించారు. అప్సా అధ్యక్ష స్థానంతోపాటు కార్యవర్గంలోని మరో 8 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. అధ్యక్ష స్థానానికి జి.రామకృష్ణ, వెంకట్రామిరెడ్డి తలపడగా.. వెంకట్రామిరెడ్డి 288 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. వెంకట్రామిరెడ్డికి 720, రామకృష్ణకు 432 ఓట్లు వచ్చాయి. చెల్లని ఓట్లు 8. ప్రధాన కార్యదర్శి స్థానానికి నలుగురు పోటీ పడగా... స్వతంత్రంగా పోటీ చేసిన శ్రీకృష్ణ 20 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. వెంకట్రామిరెడ్డి మద్దతుదారు కత్తి రమేషకు 319, జంపాని రామారావుకు 306, పి.శ్రీకృష్ణకు 339 ఓట్లు వచ్చాయి. ఉపాధ్యక్ష స్థానానికి నలుగురు పోటీ చేయగా సీహెచ్ ఎర్రన్న యాదవ్ 147 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. వెంక ట్రామిరెడ్డి మద్దతుదారు రాజేంద్రప్రకాశ్ ఓటమి పాలయ్యారు. మహిళా ఉపాధ్యక్షురాలి స్థానానికి నలుగురు పోటీపడగా చేయగా స్వతంత్రంగా పోటీ చేసిన సత్య సులోచన 52 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అదనపు కార్యదర్శి స్థానానికి ఇద్దరు పోటీ చేయగా వి.గోపీకృష్ణ 252 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. జాయింట్ సెక్రటరీ (ఆర్గనైజేషన్) స్థానానికి ఇద్దరు పోటీ పడగా....యు.మనోహర్ 162 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 6 స్థానాల్లో వెంకట్రామిరెడ్డి మద్దతుదారులు గెలుపొందారు